Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SRIVASTASA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 273 విశాఖపట్నం, 17 ఆగస్టు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్




ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం కావడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.

"అమరావతిలో ఇవాళ నా పాత స్నేహితుడు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశం గొప్పగా జరిగింది. ఆర్థికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ని దృష్టిలో ఉంచుకుని ఏపీని ఇతర మేధావులు, పారిశ్రామిక దిగ్గజాలు సభ్యులుగా ఏపీ ప్రభుత్వం ఓ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తోంది. ఈ టాస్క్ ఫోర్స్ కు నటరాజన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్ గా వ్యవహరిస్తారని సంతోషంగా ప్రకటిస్తున్నాను.

అంతేకాదు, అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటీటివ్ నెస్ (జీఎల్ సీ)లో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించింది. ఇక, విశాఖలో టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా నేటి సమావేశంలో చర్చించాం.

(మిగతా 2లో)

## 'లాపతా జెంటిల్‌మెన్' -పాపులర్ మీమ్‌ను ప్రస్తావించిన 'సీఈసీ'



దిల్లీ: జమ్మూకశ్మీర్, హరియాణాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమయంలో భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు అందర్నీ నవ్వించాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ తీరును విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో వచ్చిన "లాపతా లేడీస్" మీమ్స్ గురించి ప్రస్తావించడంతో నవ్వులు విరిశాయి.

రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కార్యక్రమం ప్రారంభంలో ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సాధూలను సీఈసీ రాజీవ్ కుమార్ పరిచయం చేశారు. అనంతరం "ముగ్గురు జెంటిల్‌మెన్‌లు మళ్లీ తిరిగి వచ్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం తీరుపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లపై విమర్శలు గుప్పిస్తూ సోషల్ మీడియాలో అనేక మీమ్స్ చక్కర్లు కొట్టాయి. ప్రచార సమయంలో అగ్ర నేతలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినప్పటికీ వారిపై ఈసీ చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో 'లాపతా లేడీస్' పేరుతో వచ్చిన ఓ సినిమాతో వీటిని పోలుస్తూ సోషల్ మీడియాలో మీమ్స్ మొదలయ్యాయి. ఇదే అంశంపై జూన్ 3 నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఈసీ మాట్లాడుతూ "లాపతా జెంటిల్‌మెన్" పేరుతో మాపై మీమ్స్ వస్తున్నాయి. మేం ఎక్కడికీ వెళ్లలేదు. ఎప్పుడూ ఇక్కడే ఉన్నాం. ప్రెస్‌నోట్‌లతో ఎప్పుడూ మీతో టచ్‌లోనే ఉన్నాం. ఇప్పటివరకు సుమారు 100 ప్రెస్‌నోట్లు, అడ్వైజరీలు జారీ చేశామని రాజీవ్ కుమార్ అప్పట్లో వివరణ ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌లోనూ సీఈసీ అదే మీమ్స్‌ను మరోసారి ప్రస్తావించడం విశేషం.

## 2027 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్: గీతా గోపీనాథ్



భారత్ ఆర్థికంగా అంచనాలకు మించి అభివృద్ధి చెందుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఫస్ట్ డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఆమె తాజాగా ఆంగ్లపత్రిక ఇండియాటుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ వృద్ధి వేగానికి వేర్వేరు కారణాలున్నాయన్నారు. 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆమె అంచనా వేశారు.

"గత ఆర్థిక సంవత్సరంలో అంచనాల కంటే మెరుగైన వృద్ధి రేటును భారత్ నమోదు చేసింది. దానిని కొనసాగించేందుకు తీసుకొనే చర్యలు ఈ ఏడాది మా అంచనాలను ప్రభావితం చేస్తాయి. దీంతోపాటు దేశంలో ప్రైవేటు వ్యయాలు కూడా బాగా పుంజుకొన్నట్లు మేం గమనించాం" అని గీతా వెల్లడించారు.

"గతేడాది ప్రైవేటు వ్యయాల వృద్ధి 4 శాతం మాత్రమే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యయాలు కోలుకొని పెరిగే కొద్దీ ఇది కూడా వృద్ధి చెందుతుంది. ద్విచక్ర వాహనాల విక్రయాలు, ఎఫ్ఎంసీజీ విక్రయాలు బాగా పుంజుకొన్నాయి. దీనికి వర్షాలు కూడా తోడవటంతో మంచి పంట ఉత్పత్తి సాధ్యమవుతుంది. ఫలితంగా వ్యవసాయ ఆదాయం

(మిగతా 2లో)

## 'రెడ్ బుక్' పై మరోసారి క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్



ఏపీలో నారా లోకేశ్ 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోందని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సంఘటనలే అందుకు కారణమని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

'రెడ్ బుక్ లో నేను ఏం చెప్పాను? ఓసారి పరిశీలించుకోండి. రెడ్ బుక్ గురించి ఇవాళ నేను చాలా క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. నా ప్రతి ప్రసంగం గమనించండి... ఎవరైతే చట్టాలు ఉల్లంఘించి కార్యకర్తలను, ప్రజలను ఇబ్బంది పెట్టారో వాళ్లని నేను వదిలిపెట్టను అని స్పష్టంగా చెప్పాను. మరోసారి చెబుతున్నాను... చట్టాలు ఉల్లంఘించినవాళ్లను వదిలి పెట్టను అని చెప్పాను.

జోగి రమేశ్ గారి అబ్బాయి ఏం చేశాడో ప్రజలు తెలుసుకోవాలి. అగ్రిగోల్డ్ భూముల పత్రాలు తీసుకుని, నకిలీ పత్రాలు సృష్టించి, అతడి పేరు మీద బదిలీ చేసుకుని, ఆ భూములను అమ్మేశాడు. అగ్రిగోల్డ్ బాధితులు చాలామంది ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. వారికి రావాల్సిన డబ్బులు ఇంకా అందలేదు. అగ్రిగోల్డ్ భూములకు నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూములు అమ్మేసి డబ్బులు సంపాదించాడు. అతడిపై కూటమి ప్రభుత్వం చర్యలు

(మిగతా 2లో)

## ఆకాశాన్ని తాకిన పూల ధరలు

### ప్రజల భక్తిని, అవసరాలను క్యాష్ చేసుకుంటున్న వ్యాపారస్తులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రావణ మాసంలో వరుస శుభకార్యాలు, వరలక్ష్మీ వ్రతం కారణంగా పూల ధరలు మూడింతలు పెరిగాయి. దీనికి వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడమూ ప్రభావం చూపుతోంది. గత నెలలో మల్లెల ధర కేజీ రూ. 550లు ఉండగా ఇప్పుడు రూ. 1,500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ. 200 నుంచి రూ. 350, పసుపు చామంతి రూ. 150 నుంచి రూ. 400, కనకాంబరం రూ. 100 నుంచి రూ. 300, లిల్లీ రూ. 150 నుంచి రూ. 500, జాజులు రూ. 300 నుంచి రూ. 1,200కు చేరాయి. దీంతో కొనలేక కొనక తప్పలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సంస్థల కోటాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా అందులో షేక్ సీఫీ ఉల్లా ఈ నెల 14వ తేదీన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు అంగీకారం పత్రం అందజేశారు. దీంతో వైకాపా నుంచి నామినేషన్ వేసిన బొత్స సత్యనారాయణ ఒకరే బరిలో నిలిచారు. 16వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు నామినేషన్ల ఉప సంహరణ గడువు ముగియటంతో ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొంటూ సంబంధిత పత్రాన్ని రిటర్నింగ్ అధికారి కె. మయూర్ అశోక్ తన కార్యాలయంలో అందజేశారు. శుక్రవారం సాయంత్రం వైకాపా నేతలు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి బొత్స సంబంధిత పత్రాలపై సంతకాలు చేసి ఆర్వో నుంచి ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు.

(మిగతా 2లో)

## బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు
## మోదీకి ఫోన్ చేసిన యూనస్



**దిల్లీ:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతోన్న దాడులపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీకి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఫోన్ కాల్ చేశారు. ఈ విషయాన్ని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

"బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ప్రస్తుత పరిణామాలపై ఇద్దరం మాట్లాడుకున్నాం. ప్రజాస్వామ్యం, సుస్థిరత, శాంతియుత, ప్రగతిశీల ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించాను. బంగ్లాలోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు" అని ఎక్స్ వేదికగా మోదీ పేర్కొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిన్న ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. "బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారు. భారత్ ఎప్పుడూ బంగ్లాదేశ్ పురోగతిని ఆశించే శ్రేయోభిలాషి. త్వరలోనే అక్కడి పరిస్థితులు సాధారణస్థితికి వస్తాయని ఆశిస్తున్నాను. అక్కడ ఉన్న మైనార్టీలు, హిందువుల సురక్షితను భారత్ కోరుకుంటోంది" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

యూనస్ కూడా ఇటీవల మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై స్పందించారు. "హక్కులు అందరికీ సమానం. మానవులంతా ఒకటే.. మన హక్కులు ఒకటే. మన మధ్య భేదాలకు తావు లేదు. దయచేసి సంయమనం పాటించండి. సమస్యల పరిష్కారంలో విఫలమైతే

(మిగతా 2లో)

## పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే అన్నక్యాంటీన్ల లక్ష్యం



**గుడివాడ:** పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే అన్నక్యాంటీన్ల లక్ష్యం, క్యాంటీన్లు శాశ్వతంగా, నిరంతరాయంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుడివాడలో సతీమణి భువనేశ్వరితో కలిసి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 4వ సారి సీఎం అయ్యా, ఎన్నో కార్యక్రమాలు చేపట్టా. అన్నక్యాంటీన్ లాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. స్వాతంత్ర్య దినోత్సవరం రోజున క్యాంటీన్లు ప్రారంభించి నిజమైన దేవుళ్లైన మీ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉంది. అన్నక్యాంటీన్ ప్రారంభించినప్పుడు భోజనం చేయడానికి వచ్చిన వారి అభిప్రాయాలు విన్నాక సంతోషంగా ఉంది. ఎన్టీఆర్ మొదటి సారి ఎమ్మెల్యే అయిన ఈ గుడివాడలో అన్నక్యాంటీన్ ప్రారంభించా. ఎన్టీఆర్ పుట్టిన ఈ ప్రాంతంలో ఎవరూ ఆకలితో ఉండ కూడదని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గుడివాడకు టీడీపీ ఎప్పుడూ రుణపడి ఉంటుంది." అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భోజనం చేయడానికి వచ్చిన వారికి సీఎం చంద్రబాబు, భువనేశ్వరి స్వయంగా వడ్డించారు. వారితో కలిసి భోజనం చేసి కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్కరిని పలకరించి వారి కుటుంబ పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పేరుమార్చుకుని అన్నం పెట్టాలన్నా పట్టించుకోలేదు**

"ప్రతి ఒక్కరం జానెడు పొట్టకోసమే బతుకుతాం. డొక్కా సీతమ్మ ఆ రోజుల్లోనే ఆకలితో తన వద్దకు వచ్చేవారికి ఏ సమయంలోనైనా అన్నం పెట్టేవారు. అందుకే డొక్కా సీతమ్మ శాశ్వతంగా గుర్తున్నారు. ఎన్టీఆర్ మొదటి సారి సీఎం అయ్యాక తిరుపతి వచ్చి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దానికి ట్రస్ట్ కూడా ఏర్పాటు చేశారు. దర్శనానికి వచ్చిన వారు విరాళాలు కూడా ఇస్తున్నారు. టీటీడీ నిధులు ఖర్చులేకుండా ట్రస్ట్ వచ్చిన విరాళాలతో రోజూ భోజనం పెడుతున్నారు. 2018లో నేను అన్నా క్యాంటీన్లు ప్రారంభించా. అన్నం అందరికీ అవసరం. క్యాంటీన్ల పునఃప్రారంభంతో ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారులు, షాపుల్లో పని చేసేవారిలో ఆనందం ఉంది. రోజువారి సంపాదనలో రూ.100 లు భోజనానికే సరిపోతే కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందని చెప్తున్నారు. అందుకే రూ.15లతో మూడు పూటలా ఆహారం పెట్టే కార్యక్రమాన్ని చేపట్టాం. 203 అన్న క్యాంటీన్లు నాడు ప్రారంభించాం. రోజూ 1.41 లక్షల మంది చొప్పున టీడీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి 4.60కోట్ల మందికి ఆహారం అందించాం. ఇందుకుగాను రూ.130 కోట్లు ఖర్చు పెట్టాం. మంచి కార్యక్రమాలను కొనసాగించాల్సిన గత ప్రభుత్వం అన్నక్యాంటీన్ మూసేసింది. నచ్చిన పేరు పెట్టుకుని అన్నదానం కొనసాగించాలని అడిగినా పట్టించుకోలేదు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు భోజనం పెట్టేందుకు ముందుకు వస్తే దుర్మార్గంగా వ్యవహరించి దౌర్జన్యం చేశారు. అన్నంపెట్టేవారిని కూడా పెట్టనీయలేదు. ఆనాడు మంచి

(మిగతా 2లో)

## నేడు(17న) జిల్లాలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ రిజిస్ట్రేషన్ & స్టాంపులు) రామ్ ప్రకాష్ సిసోడియా శనివారం (17న) జిల్లాలో పర్యటించనున్నారు. అమరావతి నుంచి 15వ తేదీ సాయంత్రం పోర్ట్ గెస్ట్ హౌస్కు చేరుకున్న ఆయన 16న విజయనరం జిల్లాలో పర్యటించారు. అక్కడ కార్యక్రమాల అనంతరం శుక్రవారం సాయంత్రం 6.00 గంటలకు పోర్ట్ గెస్ట్ హౌస్ కు చేరుకొని అక్కడ ప్రజలకు అందుబాటులో ఉండి వారి నుంచి ప్రాథమికంగా వినతులు స్వీకరిస్తారు.

ఇదిలా ఉండగా 17వ తేదీన విశాఖపట్టణం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటన చేస్తారు. వివిధ అంశాలను పరిశీలిస్తారు. షెడ్యూల్ లో భాగంగా శనివారం 10.00 నుంచి 01.00 గంటల వరకు విశాఖపట్నం క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తారు. మధ్యాహ్నం 01.00 నుంచి 03.00 గంటల వరకు విశాఖపట్నం జిల్లా తహాశీల్దార్లు / సబ్ రిజిస్టర్ లతో కలెక్టరేట్ మీటింగు హాలులో సమావేశమవుతారు. 05.00 గంటల నుంచి జిల్లా ప్రజల నుంచి

(మిగతా 2లో)

## టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో మంత్రి లోకేష్ భేటీ



ఐటి.... ఎలక్ట్రానిక్స్.... ఆటోమొబైల్... ఫుడ్ ప్రాసెసింగ్ రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం.... ఎయిర్ పోర్టు వరకూ వెళ్లి చంద్రశేఖరన్ కు వీడ్కోలు పలికిన మంత్రి లోకేష్.... రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఇందుకు సహకరించే అన్నిరకాల పరిశ్రమలకు తాము మెరుగైన ప్రోత్సాహకాలు అందజేస్తామని చెప్పిన లోకేష్.

## మరణంలోనూ భర్తకు తోడుగా వెళ్లిన భార్య..!



**కొత్తగూడెం జిల్లా, (విశాఖ సమాచారమ్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నిమిషాల వ్యవధిలో మృతి చెందటం ఆ కుటుంబాన్ని కలచి వేసింది.

మణుగూరులో నివాస ముండే కొమ్ము సోమయ్య తన వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో పొలం లోనే కుప్పకూలి పోయి ప్రాణాలు విడిచాడు.

మధ్యాహ్నం దాటిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య కొమ్ము శంకరమ్మ, అతని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఇంటికి సోమయ్య మృతదేహం చేరుకోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది.

భర్త సోమయ్య మృతి చెందడంతో తట్టుకోలేని శంకరమ్మ నిమిషాల వ్యవధిలోనే గుండెపోటుకు గురై కుప్ప కూలిపోయింది. వెంటనే బంధవులు ఆమెను హాస్పిటల్‌కు తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్ తెలిపారు. దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం మరింత కుంగిపోయిం ది. వీరికి ముగ్గురు కుమారులు అంతా వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మణుగూరులో అంటూ వ్యవసాయ పనులు చూసు కునే దంపతులు ఇద్దరు ఇలా గంట వ్యవధిలోనే చనిపోవడంతో అందరిని కలచివేసింది. ఒకరి తరువాత ఒకరు వృద్ధ దంపతులు మృతిచెందడం తో ఆ కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే సోమయ్య - శంకర మ్మ దంపతుల మృతితో వారు నివాసముండే, బాలా జీ నగర్ లో విషాదఛాయ లు అలుముకున్నాయి,

వృద్ధ దంపతుల మృత దేహాలను చూసి బంధు వులు, స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు.

**పంచాంగం**

శనివారం 17 -08-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
శ్రావణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. త్రయోదశి తె. 03.51 |
| నక్షత్రం | : పూర్వాషాఢ ఉ. 10.27 |
| వర్జ్యం | : ఉ. 06.18 ల 07.54 |

## దుర్గా దేవికి శ్రావణ మాసం పూజలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ థక్షిణ నియోజక వర్గము పరిధి 35 వ వార్డ్ పూర్ణా మార్కెట్ వద్ద వెలసిన శ్రీ శ్రీ దర్గాలమ్మ అమ్మవారికి శ్రావణ మాసం శుక్రవారం వరలక్షి దేవి వ్రత సందర్భం గా 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విల్లూరి మాట్లాడుతూ, అమ్మవారి ఆసిస్సులు ప్రజలకు నిండుగా సుఖ సంతోషాలతో వర్థిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బతి మంగరాజు గుజ్జు సురేష్ భక్తులు పాల్గొన్నారు.

# కనుల పండువగా 'వందే విశ్వభారత్ వీర పురస్కార్'

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వభారత్ మీడియా తలపెట్టిన వందే విశ్వభారత్ వీర పురస్కార్ కార్యక్రమం ఆద్యంతం కనుల పండువగా జరిగింది. ఆగష్టు 15న విశాఖలోని సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరినా వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన స్వాతంత్ర్య సమరయోధుల వారసులు.. పలువురు అతిధుల చేతుల మీదుగా ఘన సత్కారాన్ని అందుకున్నారు. ముందుగా విశ్వభారత్ మీడియా సంస్థల చైర్మన్ బలివాడ రమేష్, మేనేజింగ్ డైరక్టర్ భీమరశెట్టి కిషోర్ లు ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, దేశాభిమానులతో కలసి మువ్వన్నల జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన వేదిక చిల్డ్రన్స్ ఎరీనా కు చేరుకుని అతిథుల చేతుల మీదుగా వందే విశ్వభారత్ వీర పురస్కార్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా స్వాతంత్ర్య సమరయోధుల వారుసులు ఘన సత్కారం అందుకున్నారు. పలువురు దేశభక్తులు, కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. భారత దేశ గొప్పతనం, దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు పోరాడిన, ప్రాణాలు అర్పించిన ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ పలువురు శ్రోతల ప్రసంగాలు యువతలో స్ఫూర్తిని నింపాయి. వందే విశ్వభారత్ వీర పురస్కార్ కార్యక్రమం ఆద్యంతం దేశ భక్తి పరథవిల్లేలా కొనసాగింది. వందే భారత్, వందే విశ్వభారత్ నినాదాలతో ఆడిటోరియం మార్మోగింది. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తలపెట్టిన విశ్వభారత్, విశ్వభవిష్యత్ మీడియా సంస్థల చైర్మన్ బలివాడ రమేష్, ఎండీ భీమరశెట్టి వాసుదేవ్ లను అతిథులు, స్వాతంత్ర్య సమరయోధుల వారసులు వేయినోళ్ల కీర్తించారు.

### 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు

ఉత్తమ నటుడు - రిషబ్ శెట్టి ( కాంతార)
ఉత్తమ నటి - నిత్య మీనన్ ( తిర చిత్రాంబలం), మానసి పరేఖ్ ( కఛ్ ఎక్స్ ప్రెస్ )
ఉత్తమ సహాయ నటుడు- పవన్ రాజ్ మల్హోత్రా (ఒరియా )
ఉత్తమ నటి సహాయ నటి - నీనా గుప్తా (ఉంచాయి)
ఉత్తమ దర్శకుడు- సూరజ్ బర్జాత్యా ( ఉంచాయి)
బెస్ట్ పాపులర్ ఫిల్మ్- కాంతార (కన్నడ )
బెస్ట్ సినిమాటోగ్రఫీ- రవివర్మన్ (పొన్నియన్ సెల్వన్ -1)
బెస్ట్ మ్యూజిషియన్- శివ, ప్రీతమ్ ( బ్రహ్మాస్త్ర)
బెస్ట్ రీ రికార్డింగ్- ఏఆర్ రెహమాన్ ( పొన్నియన్ సెల్వన్ 1)
బెస్ట్ కొరియోగ్రాఫర్స్- జానీ మాస్టర్, సతీష్ కృష్ణన్ ( తిరు చిత్రాంబలం)
బెస్ట్ యాక్షన్ డైరెక్టర్- అన్బరివు (కేజీఎఫ్ )
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
తెలుగు - కార్తికేయ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
తమిళ్- పొన్నియన్ సెల్వన్ -1
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
కన్నడ- కేజీఎఫ్ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
మళయాలం- సౌదీ వెళ్లక్క
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
ఒరియా- ధమన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
మరాఠీ- వాల్వీ
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
హిందీ - గుల్ మొహర్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
బెంగాలీ- కబేరీ అంతర్ధాన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం
పంజాబీ- బాగీ డీ దీ

# జూనియర్ డాక్టర్ హంతకులను శిక్షించాలి

### 17 న దేశవ్యాప్తంగా వైద్య సేవలు బంద్ - ఐ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షుడు జయ చంద్ర నాయుడు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కలకత్తాలోని ఆర్జి కార్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలు మౌమితపై అత్యాచారం చేసిన ఘటనను నిరసిస్తూ ఈనెల 17న దేశవ్యాప్తంగా వైద్య సేవలు నిలిపివేతకు ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నిర్ణయించిందనీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయ చంద్ర నాయుడు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలో ఐఎంఏ ఆధ్వర్యంలో శనివారం చేపట్టనున్న నిరసన కార్యక్రమాల వివరాలను ఆయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం జగదాంబ జంక్షన్ దగ్గరలోని డాల్ఫిన్ డయాగ్నొస్టిక్ సెంటర్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే జూనియర్ డాక్టర్లు కేజీ హెచ్ లో ఒకరోజు విధులు బహిష్కరించారు అని గుర్తు చేశారు. అలాగే, శుక్ర వారం బీచ్ రోడ్ లో ర్యాలీ కూడా జరిపి నిరసన తెలిపారు అన్నారు.

ఆగస్టు 9వ తారీఖున కలకత్తాలోని ఆర్ జి కర్ హాస్పటల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నటువంటి వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఆపై హత్యను ఐ ఎం ఎ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఐ ఎం ఎ డిమాండ్ చేస్తుంది ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పటిష్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఐ ఎం ఎ కోరుతుంది. ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్లకే ప్రాణ రక్షణ లేకపోతే వారు ఏ విధంగా పనిచేస్తారు. ఈ ఘటన యావత్ భారత దేశ ప్రజలను ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

36గంటలపాటు విధి నిర్వహణలో వుండి సెమినార్ హాల్ లో విశ్రాంతి తీసుకుంటుంటే ఆమె పై సామూహిక అత్యాచారం చేసి హత్య చేయడం అత్యంత దుర్మార్గం. హాస్పిటల్ నందు ఏ విధమైన సెక్యూరిటీ సౌకర్యం లేకపోవడం, సీసీ కెమెరాలు లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రోజురోజుకూ మహిళలపై ఇటువంటి అకృత్యాలు పెరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. తక్షణమే ఈ ఘటన పై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించి,హత్యకు గురయిన వైద్యవిద్యార్థిని కుటుంబానికి తగు న్యాయం చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు దేశవ్యాప్తంగా డాక్టర్ చేస్తున్న పోరాటానికి ఐ ఎం ఎఅన్ని వేళలా,అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేస్తున్నాం.

పశ్చిమ బెంగాల్ లో ఆగస్టు 14 న జరిగిన నిరసనలో అల్లరి మూకలు రెచ్చిపోవడం అన్యాయం అన్నారు. వైద్యులు స్వేచ్ఛగా విధులు నిర్వహించేలా చట్టం తేవాలి అని కోరారు. కేరళలో కూడా ఒక చట్టం అమలులో వుంది. ఎమర్జన్సీ తప్ప మిగిలిన ఓ పీ సేవలు బంద్ చేస్తున్నాం. ప్రజా సంఘాలు కూడా మద్దతు ఇవ్వాలి అని కోరారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఆస్పత్రుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి నాయుడు మాట్లాడుతూ, కొల్కటాలి సంఘటనల అమానుషం అన్నారు. సీబీఐ విచారణ సక్రమంగా నిర్వహించాలి అని కోరారు. రాష్ట్ర వ్యాప్త బంద్ కి ప్రజలు కూడా మద్దతు ఇవ్వాలి అని కోరారు. ఐ ఆర్ ఐ ఐ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం కేసు నిర్వీర్యం చేయడం అన్యాయం అన్నారు. వైద్యులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఐ ఎం ఎ విశాఖ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, వైద్య వృత్తిలో అధిక శాతం మహిళలు వున్నారు అని తెలిపారు. రాత్రి పూట మహిళా వైద్యులు పని చేసే ప్రదేశంలో రక్షణ ఏర్పాట్లు చేయాలి అని కోరారు. కేరళ, కర్నాటక మాదిరిగా నిందితుల శిక్ష మూడు నుంచి ఏడేళ్ళకు పెంచేలా చట్టం సవరణ చేయాలి అని కోరారు. జూనియర్ డాక్టర్లు సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ, నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జీ వీ ఎం సి గాంధీ విగ్రహం వద్ద శనివారం నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

మీడియా సమావేశంలో , ఐ ఎం ఎ ప్రతినిధులు , అవినాష్, వై ఎల్ ఎన్ రావు, కిరణ్మయి, ప్రశాంత్, ప్రణీత, ధరణి తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

ప్రాంతాలతో మరింతగా అనుసంధానించేలా ఎయిరిండియా, విస్తారా విమానయాన సేవల విస్తరణ పైనా... వివిధ రంగాల్లో భాగస్వామ్యంపైనా చర్చించాం" అని చంద్రబాబు వివరించారు. కాగా, ఈ సమావేశంలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.

### 2027 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్: గీతా గోపీనాథ్

పెరిగి గ్రామీణ వినిమయం పుంజుకొంటుంది. మా అంచనాలకు మూలాలు ఇవే" అని ఐఎంఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ వెల్లడించారు.

భారత్‌లో ఎఫ్ఎంసీజీ, ద్విచక్ర వాహన విక్రయాలు, అనుకూలమైన వర్షాల డేటా ఆధారంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐఎంఎఫ్ భారత వృద్ధిరేటు అంచనాలను 7శాతానికి పెంచింది. ఈ ఏడాది ఆర్థిక సర్వేలో ప్రభుత్వం ఇచ్చిన 6.5 శాతం కంటే ఇది అధికం కావడం గమనార్హం.

### 'రెడ్ బుక్' పై మరోసారి క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

తీసుకోకూడదా?

రేపు మద్యం వ్యవహారంలోనూ చర్యలు తీసుకుంటాం, ఇసుక దందాల్లోనూ చర్యలు తీసుకుంటాం. అడ్డగోలుగా ప్రజలు భూములు దోచేస్తే మేం పట్టించుకోకూడదా?

ఆ రోజు నేను ఊరూరా రెడ్ బుక్ గురించి మాట్లాడాను, ఎవరైతే చట్టాలు ఉల్లంఘించారో వారిని నేను వదిలిపెట్టే ప్రశ్నే ఉండదు అని ప్రజలకు హామీ ఇచ్చాను. ప్రజలకు రెడ్ బుక్ చూపించి మరీ చెప్పాను... అందుకే ప్రజలు మాకు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. రెడ్ బుక్ వల్లే మేం గెలిచామని చెప్పడంలేదు... అందరి కృషి వల్ల గెలిచాం... అందులో రెడ్ బుక్ కూడా ఒక భాగం.

నేను వెళ్లిన ప్రతి నియోజకవర్గంలో గెలిచాం... అక్కడ నేను ప్రతి సభలో రెడ్ బుక్ చూపించాను. ఎవరైతే తప్పు చేశారో వారిని వదిలిపెట్టవద్దని ప్రజలు కూడా స్పష్టంగా మాకు తీర్పు ఇచ్చారు" అని నారా లోకేశ్ వివరించారు.

### ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

ఆయన వెంట రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, వరుదు కళ్యాణి, కుంభా రవిబాబు, జడ్పీ ఛైర్పర్సన్ జె. సుభద్ర, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబు రాజు, ధర్మ శ్రీ, అదీప్ రాజు, నాగిరెడ్డి, కంబాల జోగులు ఇతర నేతలు ఉన్నారు.

### బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు.. మోదీకి ఫోన్ చేసిన యూనస్

విమర్శించండి. మతమేదైనా ప్రజాస్వామ్యంలో అందరం మనుషులమే. సంస్థాగత ఏర్పాట్లలో లోపాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశంపై తలెత్తిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో అధికార ప్రభుత్వం కూలిపోయింది. దీంతో ప్రధాని షేక్‌హసీనా రాజీనామా చేసి దేశాన్ని వీడి.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.

### నేడు(17న) జిల్లాలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా పర్యటన

కలెక్టర్ కార్యాలయం వద్ద పిర్యాదులను స్వీకరిస్తారు. ఈ మేరకు వివరాలను తెలుపుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

### పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే అన్నక్యాంటీన్ల లక్ష్యం

బిల్డింగులు, మంచి ప్రదేశాల్లో క్యాంటీన్లు నిర్మించాం. ఆహారం కూడా నాణ్యతతో అందించాం. నేడు 100 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం...సెప్టెంబర్ నెల చివరి నాటికి 203 క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తాం. గిరిజన ప్రాంతాల్లో అన్ని మండలాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. ఒక్కో క్యాంటీన్ నుండి రోజుకు 350 మందికి ఆహారం అందించి... రద్దీని బట్టి పెంచుతాం. ఒక్కో క్యాంటీన్ కు రోజుకు రూ.26,256లు ఖర్చు అవుతుంది. 100 క్యాంటీన్లకు రూ.26 లక్షలు ఖర్చు అవుతుంది. 203 క్యాంటీన్లకు రూ.53.28 లక్షలు ఖర్చు అవుతుంది. సంవత్సరానికి రూ.200 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. కానీ గత ప్రభుత్వం పేదవాళ్ల పొట్టగొట్టింది. ఎందుకు అన్నక్యాంటీన్లు మూసేశారు? అన్నక్యాంటీన్ పెత్తందారులదా.?" అని సీఎం ప్రశ్నించారు.

**అన్నక్యాంటీన్ల నిర్వహనకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు**

'అల్పాహారానికి రూ.22, మధ్యాహ్న, రాత్రి భోజనానికి కలిపి రూ.68ల ఖర్చుతో మూడు పూటలకు రూ.90 లు అవుతుంది. తినేవారు రూ.15 చెల్లిస్తే మిగతా రూ.75 ప్రభుత్వం, దాతలు ద్వారా ఖర్చు చేస్తాం. 203 అన్నక్యాంటీన్లకు రూ.53 లక్షలు ఖర్చు అవుతుంది. అన్నక్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించాం. ఆ సంస్థ ఇప్పటికే 23 లక్షల మందికి రోజూ మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తోంది. అన్నక్యాంటీన్లకు ఆహారం సరఫరా కోసం 11 కిచెన్లను ఏర్పాటు చేశారు. పెనుమత్స శ్రీనివాసరాజు, నారా భువనేశ్వరి రూ.1 కోటి చొప్పున విరాళం ఇచ్చారు. అన్నిదానాల కంటే అన్నదానం పవిత్రమైంది. ఇదొక మంచి పుణ్య కార్యక్రమం. రాష్ట్రంలో ఉండే దాతలకు పిలుపునిస్తున్నా...క్యాంటీన్లకు తోచిన స్థాయిలో విరాళాలు అందించండి. మీ ఇంట్లో శుభకార్యాలయాల సమయంలో కొంత అన్నక్యాంటీన్లకు విరాళం ఇవ్వాలని కోరుతున్నా. 23 ఏళ్ల తర్వాత మనం వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటాం. ఈ 23 ఏళ్లపాటు మనం సంకల్పం తీసుకుని పని చేస్తే అగ్రదేశంగా మన దేశం తయారవుతుంది. 2019లో కూడా మన ప్రభుత్వం వచ్చి ఉండుంటే మనం మంచి స్థాయిలో ఉండేవాళ్లం. నాడు 120 సంక్షేమ పథకాలు ప్రారంభించి, జీఎస్డీపీని 13.5 శాతం పెంచాం. దీంతో పేదల తలసరి ఆదాయం పెరిగింది. 2019లో ప్రజల ఆలోచన మారి ఒక సైకోను తెచ్చారు. అప్పటి నుండి ప్రజలపై గుద్దుడు, బూతులు ప్రారంభమయ్యాయి. మాట్లాడితే బూతులే...ఆడబిడ్డలపైనే సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెట్టారు. అన్నీ మాఫియాలే కొనసాగాయి. దొరికింది దోచేవారు. ఇసుక, లిక్కర్ మాఫియా నడిపారు. ఆఖరికి రేషన్ బియ్యం కూడా మాఫియా చేశారు. క్యాసినో కూడా ఆడించారు. ఎందుకు ఆడించారంటే దాడులు చేశారు. అసెంబ్లీలో కూడా బూతులు మాట్లాడారు. అందుకే శాసన సభను మళ్లీ గౌరవ సభగా మార్చిన తర్వాతే వస్తానని చెప్పి ఇప్పుడు అసెంబ్లీని గౌరవసభగా మార్చాం.' అని సీఎం అన్నారు.

**భగవంతుడిచ్చిన శక్తితో ప్రజల జీవితాలు మార్చుతా**

'రాష్ట్రంలో ఇప్పుడు భూకబ్జాలు కనబడుతున్నాయా.? మీరంతా స్వేచ్ఛగా జీవిస్తున్నారు. గత ఐదేళ్లు స్వేచ్ఛగా కనీసం మాట్లాడుకోలేకపోయారు. ఆ వ్యక్తిని(జగన్) చూసి నవ్వితే కొడతారు...ఏడ్చినా కొడతారు. ఇంట్లో నుండి బయటకు రావాలంటే హౌస్ అరెస్టులు చేస్తారు. ఆయన వచ్చి ఉంటే చెట్లు నరికి పరదాలు కట్టేవారు...నేను చెట్లు నరికించలేదు...పరదాలు కట్టించ లేదు. రచ్చబండే నాకు వేదిక అని చెప్పా. సింపుల్ గవర్నమెంట్....ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం. మీలో ఒకడిగా తిరుగుతా...మీ సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరిస్తా. భగవంతుడు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా. ఇప్పుడు కొందరు ఒక బిడ్డనే కంటున్నారు...కొందరు కనడం లేదు. రానురాను జనాభా తగ్గుతుంది...వృద్ధుల సంఖ్య పెరిగి పని చేసే వారి సంఖ్య తగ్గుతుంది. ఎన్ని డబ్బులు ఉన్నాయనే దానికంటే ఎంత మంది పిల్లలుంటే అంత సంపద వస్తుంది. జనాభా నియంత్రించాలని ఒకప్పుడు నేనే చెప్పాను. చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది. యువత తగ్గుతోంది... ఇది ప్రమాదం... దీన్ని నివారించాలి. నేను పేదల కోసమే పని చేస్తా. పేదరికం లేని గ్రామాలను తయారు చేస్తాం. రాష్ట్రంలో పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొద్దిమందికే పరిమితం కాకూడదు.. ప్రతి ఒక్కరూ సంపద అనుభవించాలి. పై స్థాయిలో ఉండే 20 శాతం మంది కిందస్థాయిలో ఉండే 20 శాతం మందిని ఆదుకుంటే వారు ఆర్థికంగా పైకొస్తారు. నా జీవితాంతం ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరిక నిర్మూలన చేసేవరకు కష్టపడతా. ఏ పని చేసినా పేదల ఆదాయం పెంచడం కోసమే ఆలోచిస్తా. మీ జీవన ప్రమాణాలు పెంచుతాం. గతంలో కరెంట్ కావాలంటే ఎక్కడినుండో వచ్చేది...కానీ ఇప్పుడు ఇంటివద్దే విద్యుత్ తయారు చేసే విధానం చేపడతాం. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. మీ అవసరాలకు పోను మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. అన్నక్యాంటీన్ల విరాళాలకు ముందుకొచ్చే వారికోసం గుంటూరు చంద్రమౌళి నగర్, SBIలో 37818165097 నెంబరుతో, ISFCSBIN తో ఖాతా ప్రారంభించాం. మా ప్రభుత్వం అందరికీ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుంది. ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తాం." అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 17-08-2024


## సత్సంగం

ఈ ఐదు దోషాలను గుర్తించి స్వీకరించకపోతే ఎన్నో అనర్థాలు కలుగుతాయని పెద్దలు చెపుతారు.

**1 అర్థ దోషం**

ఒక సాధువు తన శిష్యుని ఇంటికి భోజనానికి వెళ్ళాడు. భోజనం చేస్తున్నప్పుడు ఎవరో ఒక వ్యక్తి వచ్చి ఆ శిష్యునికి ధనంతో వున్న మూటని ఇవ్వడం చూశాడు.

భోజనం చేసి, సాధువు ఒక గదిలో విశ్రాంతి తీసుకోసాగాడు.ఆ గదిలోనే శిష్యుడు దాచిన డబ్బు మూట వుంది.

హఠాత్తుగా సాథువు మనసులో ఒక దుర్భుద్ధి కలిగింది , ఆ మూటలో నుండి కొంచెం డబ్బు తీసుకుని తన సంచీలో దాచేశాడు.

తరువాత శిష్యుని వద్ద సెలవు తీసుకుని, తిరిగి తన ఆశ్రమానికివెళ్ళి పోయాడు.మరునాడు పూజా సమయంలో తను చేసిన పనికి సిగ్గుతో పశ్చాత్తాపం చెందాడా సాధువు.

తను శిష్యుని ఇంట్లో చేసిన దోషభూయిష్టమైన భోజనం వల్లనే తనకా దుర్బుద్ధి కలిగిందని రాత్రి ఆహారం జీర్ణమయి, ప్రొద్దుననే మలంగా విసర్జించబడిన తర్వాత మనసు నిర్మలమై పరిశుద్ధమైనట్టు అర్థం చేసుకున్నాడు.

వెంటనే తాను తస్కరించిన డబ్బును తీసుకొని శిష్యుని ఇంటికి వెళ్ళి జరిగినదంతా చెప్పి, ఆ డబ్బును తిరిగి ఇచ్చేశాడు. శిష్యుడిని ఎలాంటి వృత్తి ద్వారా డబ్బు సంపాదిస్తున్నావని అడిగాడు.

శిష్యుడు తలవంచుకొని, "నన్ను క్షమించండి, స్వామి! యిది సన్మార్గంలో వచ్చిన డబ్బు కాదు." అని తలవంచుకొన్నాడు.

ఈ విధంగా సన్మార్గంలో సంపాదించని డబ్బుతో కొన్న పదార్థాలతో, తయారు చేసిన ఆహారం భుజించడమే అర్థదోషం. మనం న్యాయంగా సంపాదించిన దానితోనే ఆహారం తయారు చేసుకుని, భుజించడం ముఖ్యం.

**2 నిమిత్త దోషం**

మనం తినే ఆహారాన్ని వండేవారు కూడా మంచి మనసు కలవారై వుండి, సత్యశీలత కలిగి దయ, ప్రేమ కల మంచి స్వభావము కలిగినవారై ఉండాలి.

వండిన ఆహారాన్ని క్రిమికీటకాలు, పక్షులు జంతువులు తాక కూడదు. ఆహారం మీద దుమ్ము, శిరోజాలు వంటివి పడ కూడదు.

అపరిశుభ్రమైన ఆహారం మనసుకి అసహ్యత కలిగిస్తుంది. దుష్టులైన వారి చేతి వంట భుజిస్తే వారి దుష్ట గుణాలు అవతలివారికి కలుగుతాయి.

భీష్మాచార్యుల వారు కురుక్షేత్ర యుద్ధంలో బాణాలతో కొట్టబడి యుద్ధం ముగిసేవరకు అంపశయ్య మీద ప్రాణాలతోనే వున్నాడు. ఆయన చుట్టూ పాండవులు, ద్రౌపది శ్రీ కృష్ణుడు వున్నారు. వారికి భీష్ముడు మంచి మంచి విషయాలను బోధిస్తూ వచ్చాడు.

అప్పుడు ద్రౌపది కి ఒక ఆలోచన కలిగింది. ఇప్పుడు ఇంత వివేకంగా ఆలోచిస్తున్న భీష్ముడు ఆనాడు దర్యోధనుడు నా వస్త్రాలు అపహరించమని దుశ్శాసనునికి ఆదేశించినప్పుడు ఎందుకు ఎదిరించి మాటాడలేక పోయాడు? అని అనుకొన్నది.

ఆమె ఆలోచనలు గ్రహించిన భీష్ముడు

'అమ్మా ! నేను అప్పుడు దుర్యోధనుని, ప్రాపకంలో వారిచ్చిన ఆహారం భుజిస్తూ వచ్చాను.

నా స్వీయ బుద్ధిని ఆ ఆహారం తుడిచి పెట్టింది. శరాఘాతములతో, ఛిద్రమైన దేహంతో, ఇన్ని రోజులు ఆహారం తీసుకోనందున, పాత రక్తం - బిందువులుగా బయటికి పోయి నేను

ఇప్పుడు పవిత్రుడినైనాను.

నా బుద్ధి వికసించి, మీకు మంచి మాటలు చెప్పగలుగుతున్నాను అన్నాడు భీష్ముడు.

చెడ్డ గుణములు వున్న వారు ఇచ్చినది తినినందు వలన మనిషిలోని మంచి గుణములు నశించి లి'నిమిత్త దోషం 'లి ఏర్పడుతోంది.

**3 స్థాన దోషం**

ఏ స్థలంలో ఆహారం వండబడుతున్నదో, అక్కడ మంచి ప్రకంపనలు వుండాలి. వంట చేసే సమయంలో అనవసరమైన చర్చలు, వివాదాల వలన చేయబడిన వంట కూడా పాడైపోతుంది.

యుద్ధరంగానికి, కోర్టులు, రచ్చబండలు వున్న చోట్లలో వండిన వంటలు అంత మంచివి కావు.

దుర్యోధనుడు ఒకసారి యాభైఆరు రకాల వంటలు వండించి శ్రీ కృష్ణుని విందు భోజనానికి పిలిచాడు. కాని కృష్ణుడు దుర్యోధనుని పిలుపును నిరాకరించి విదురుని యింటికి భోజనానికి వెళ్ళాడు. కృష్ణుని చూడగానే విదురుని భార్య సంతోషంగా ఆహ్వానించి ఉపచారాలు చేసింది. తినడానికి ఏమిటి పెట్టడం అని యోచించి, ఆనంద సంభ్రమాలతో తొందర పాటు పడి, అరటి పండు తొక్కవలిచి, పండు యివ్వడానికి బదులుగా తొక్కని అందించింది. కృష్ణుడు దానినే తీసుకొని ఆనందంతో భుజించాడు. ఇది చూసిన విదురుడు భార్యవైపు కోపంగా చూశాడు. అప్పుడు కృష్ణుడు, "విదురా! నేను ఆప్యాయతతో కూడిన ప్రేమకోసమే ఎదురు చూస్తున్నాను. నిజమైన శ్రద్ధా భక్తులతో యిచ్చినది కాయైనా, పండైనా, ఆకైనా, నీరైనా, ఏది యిచ్చినా సంతోషంగా తీసుకుంటాను. అని అన్నాడు.

మనం ఆహారం వడ్డించినప్పుడు, ప్రేమతో వడ్డించాలి.

**4 గుణ దోషం**

మనం వండే ఆహారం సాత్విక ఆహారంగా వుండాలి. సాత్విక ఆహారం, ఆధ్యాత్మికాభివృద్ధిని కలిగిస్తుంది. రజోగుణం కలిగించే ఆహారం మనిషిని లౌకిక మాయలో పడేస్తుంది. స్వార్థాన్ని పెంచుతుంది.

**5 సంస్కార దోషం**

ఆహారం వండే వారి సంస్కారం బట్టి దోషం ఏర్పడుతుంది. సంస్కారవంతుల చేతి వంట ఆరోగ్యాన్ని ఇస్తే సంస్కారహీనుల చేతి వంట లేని రోగాన్ని తెచ్చి పెడుతుంది.

# రాజ్యాలను ప్రభావితం చేసే సత్తా వైశ్యుల సొంతం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాజ్యాల ప్రభావితం చేసే సత్తా వైశ్యుల సొంతమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ప్రధాన రహదారిలోని కన్యకా పరమేశ్వరాలయంలో కళింగ వైశ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి అభినందన సభ ఏర్పాటు చేశారు. కళింగ వైశ్య సంఘం కళింగ వైశ్య యువజన సంఘం కళింగ వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర దేశం ఆర్థికంగా బలపడేందుకు వైశ్యులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్వతీపురం పట్టణంలో వైశ్యులు వ్యాపార అభివృద్ధిలో తమదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పరుగులు పెట్టే నేటి కాలంలో ఇంకా చాలామంది పాత వ్యాపార ఆలోచనలు చేస్తున్నారని ఆధునిక యుగములో కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వాలు సబ్సిడీతో ఆర్థిక అందిస్తున్నాయని అటువంటి పెద్ద యూనిట్లు ఏర్పాటుకు ఆ అవకాశాలను ఎందుకు వినియోగించుకో కూడదని ఒక మారు ఆలోచన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య పెద్దలు ప్రముఖులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వేడుకగా వరలక్ష్మి వ్రత పూజ





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి తగరపువలస గ్రామీణ ప్రాంతాలలో శుక్రవారం వరలక్ష్మి వ్రతపూజ వేడుకగా జరిగింది. శ్రావణ మాసం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం చేసుకోవడం హిందువులకు అనాదిగా వస్తున్న సాంప్రదాయ ఆచారం. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారు ఝాముననే మహిళలు పవిత్ర స్నానాలు ఆచరించి దేముని మందిరం లో కలశం ఏర్పాటుచేసి దానిలో కొబ్బరి బొండం ఉంచి బంగారు ఆభరణాలు, పుష్పాలతో వరలక్ష్మి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి తోరణాలు కట్టుకొని పురోహితులు వరలక్ష్మీదేవి వ్రత కథను చదివితే విని అమ్మవారిపై తన భక్తి ప్రపత్తులను చాటుకొన్నారు. అనంతరం ముందుగా వండి సిద్ధం చేసిన నవ రకాల పిండివంటలను, ఫలాలను, నారికేలం తదితరుల ప్రసాదాలను మహా నివేదన చేసారు. ఇంటికి వచ్చిన ముత్తయిదువులను అమ్మవారి గా వారికి రవిక తాంబూలాలను ఇచ్చి నమస్కరించారు. సాయంత్రం మహిళలు, చిన్న పిల్లలు నూతన వస్త్రాలు ధరించి వివిధ దేవాలయాలకు వెళ్లి పూజలు చేసి దైవాన్ని దర్శించుకొన్నారు. ఈ సందర్భం గా ఆయా దేవాలయాలు కళకళలాడాయి.

# మాజీ ప్రధాని వాజ్ పేయి ఆశయ సాధనకు కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి అనకాపల్లి రింగ్ రోడ్డు లో బీజేపీ సీనియర్ నాయకులు కొణతాల అప్పలరాజు అధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఆటల్ బిహారీ వాజపేయి గారి ఆశయ సాధనకు కృషి చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.కొండబాబు, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కర్రి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వుడా రమేశ్, అసెంబ్లీ కన్వీనర్ బి.నాగేశ్వరావుమండల అధ్యక్షులు వి. నర్సింగ్ యాదవ్, యం.భాస్కర్ రావు ,సీనియర్ నాయకులు పాలిమేర రామారావు,గరికి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో రెండు అన్న క్యాంటీన్లు ప్రారంభం - బొబ్బిలిలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు



**విజయనగరం:** పేదలకు, కార్మికులకు, విద్యార్థులకు అన్న క్యాంటీన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ., సెర్ప్, ఎన్నారై వ్యవహరాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రోజువారీ పనులు చేసుకొనే కార్మికులు, విద్యార్థులు, నిరుపేదలు యీ క్యాంటీన్లలో తక్కువ ఖర్చుతో కేవలం రూ.5 కే రుచికరమైన భోజనం, టిఫిన్ పొందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. అన్నక్యాంటీన్లను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోందని, పేదల కోసం నిర్వహిస్తున్న యీ కార్యక్రమానికి సమాజంలోని అన్ని వర్గాల వారు విరాళాల రూపంలో తమ వంతు సహకారం అందించాలన్నారు.

నగరంలో ఆర్టీసీ కాంప్లెక్స్, మునిసిపల్ మార్కెట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్లను మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజుతో కలసి శుక్రవారం మంత్రి కొండపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అన్న క్యాంటీన్ లో టిఫిన్ను మంత్రి కొండపల్లి, అశోక్ గజపతిరాజు, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్లతో కలసి పలువురికి వడ్డించారు. అనంతరం వారంతా అక్కడే టిఫిన్ చేశారు. అక్షయపాత్ర సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో టిఫిన్ రుచికరంగా ఉందని పేర్కొన్నారు.

అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇదో గొప్ప రోజని, యీ క్యాంటీన్ల ద్వారా గతంలో వారికి ఎంతో మేలు జరిగిందన్నారు. అటువంటి క్యాంటీన్లను ఈరోజు మళ్లీ ప్రారంభించడం సంతోషంగా వుందన్నారు. బొబ్బిలిలోనూ మరో క్యాంటీన్ నేటి నుంచి ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ వ్యవధిలోనే యీ క్యాంటీన్ లు ఏర్పాటు చేయగలిగామని, అక్షయపాత్ర సంస్థ వీటి నిర్వహణకు ముందుకు రావడం సంతోషకరమని చెప్పారు. రాష్ట్రాన్నిఒక మంచి దశలోకి తీసుకువెళ్లేందుకు, మంచి భవిష్యత్తు కల్పించేందుకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుకు మరింత శక్తి లభించేలా ప్రజలు ప్రారంభించాలన్నారు. అన్న క్యాంటీన్లను స్వయంసమృద్ధం కావాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకే ప్రజల నుంచి విరాళాలు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

**నెల జీతం విరాళంగా ప్రకటించిన మంత్రి**

అన్న క్యాంటీన్ల నిర్వహణకు తన నెల జీతం విరాళంగా ఇస్తున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. తన నాన్నమ్మ స్మారకంగా యీ విరాళాన్ని ఇస్తున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్టు పేర్కొన్నారు.

అన్న క్యాంటీన్ల తరహాలో పేదలకు, విద్యార్థులు, అసహాయులకు అన్నంపెట్టే సంస్కృతి విజయనగరం జిల్లాలో ఏనాటి నుంచో వుందని మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. విద్యార్థులతో పాటు శ్రమజీవులందరికీ తక్కువ ధరకే భోజనం చేసే అవకాశం ఏర్పడుతోందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏర్పాటు చేసిన ఉక్కు వ్యవస్థను గత ప్రభుత్వం తుప్పు పట్టించిందని, ఆ తుప్పును తొలగించి మళ్లీ వ్యవస్థలను పటిష్టపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో అన్నం పెట్టకపోవడమే కాకుండా అన్నం పెట్టే వారిపై కూడా కేసులు పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందరూ సహకరిస్తేనే అన్న క్యాంటీన్ల వ్యవస్థ భవిష్యత్తులో నిరాటంకంగా నడుస్తుందని కేంద్ర మాజీ మంత్రి చెప్పారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో విరాళాలను ఈ కార్యక్రమానికి అందించాలని కోరారు. అన్ని కార్యక్రమాల కంటే ఇందులో ప్రజా భాగస్వామ్యం విజయనగరంలో అధికంగా వుందని మనమంతా నిరూపించాలన్నారు.



అన్న క్యాంటీన్ల ఏర్పాటు వల్ల నిరుపేదలు, కార్మికులు, విద్యార్థులు, ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి సహాయకులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎం.పి. కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. ఇదే తరహాలో గిరిజన ప్రాంతాల్లోనూ ప్రతి మండలంలో ఒకటి ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు.

శాసనసభ్యురాలు అతిథి విజయలక్ష్మి గజపతి మాట్లాడుతూ పేదలకు విద్యార్థులకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తుండటం సంతోషంగా వుందన్నారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు రూ.6 లక్షలు ప్రజల నుంచి విరాళాల రూపంలో అన్న క్యాంటీన్ల నిర్వహణకు అందించామన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎం.ఎం. నాయుడు, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మునిసిపల్ కార్యాలయం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అతిధి గజపతి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**అన్న క్యాంటీన్ విరాళాల కోసం బ్యాంకు ఖాతా ఏర్పాటు**

అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరాళాలు ఇచ్చే వారికోసం ప్రభుత్వం ఒక బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. గుంటూరు చంద్రమౌళి నగర్ భారతీయ స్టేట్‌బ్యాంకు బ్రాంచిలో గల 37818165097 నెంబరుతో గల బ్యాంకు ఖాతాకు ప్రజలు తమ విరాళాలు జమచేయవచ్చన్నారు. ఈ బ్యాంకు బ్రాంచి ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ SBIN0020541గా వుందని పేర్కొన్నారు.

# శ్రీ మోక్ష లక్ష్మిగా దర్శనమిచ్చిన కనక దుర్గమ్మ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం రెండో శుక్ర వారం వరలక్ష్మీ దేవి వ్రతం సందర్భంగా భోగ పురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారిని శ్రీ మోక్ష లక్ష్మిగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వాకులు కాండ్రేగుల నాయుడు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయుల వసతి గృహానికి ఎమ్మెల్యే అనూష వితరణ




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం రైతు బజార్ సమీపంలోని నిరాశ్రయుల వసతి గృహం కి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సతీమణి అనూష నిత్యవసర సరుకులు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరాశ్రయుల వసతి గృహంలో తల దాచుకున్న నిరాశ్రయులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆమె కోరారు. దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని ఆమె కోరారు.

# హెూం మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న చంద్రశేఖర రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న అనకాపల్లి జిల్లా ఇంటిలిజెన్సీ డిపార్ట్మెంట్ జోనల్ ఇన్స్పెక్టర్ అడ్డాల చంద్రశేఖర్ రావు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ దీపిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు ప్రకారం టీవీ, ఫ్రిజ్, సోఫా ఏ దిక్కున పెట్టాలి?




మనం నివసించే ఇల్లు వాస్తు ప్రకారం ఉండాలి. వాస్తు ప్రకారం కట్టని ఇంట్లో పేదరికం ఉంటుంది. అంతే కాకుండా ఇంట్లో ఉంచే ప్రతి వస్తువును వాస్తు ప్రకారం ఉంచాలి. లేదంటే వాస్తు దోషం వల్ల ఇంట్లో అనేక సమస్యలు పెరుగుతాయి. డబ్బు కొరత ఉంటుంది. అంతే కాకుండా ఆ ఇంట్లో ఉండే వారి జీవితంలో ఎలాంటి పురోగతి కనిపించదు.

ఇప్పుడు అందరి ఇళ్లలోనూ టీవీ, ఫ్రిజ్, సోఫా వంటివి ఉన్నాయి. ఈ వస్తువులు ఇంట్లో పెట్టుకోవడానికి చాలా మంది వాస్తు చూడరు. అయితే ఈ వస్తువులను ఇంట్లో వాస్తు ప్రకారం సరైన దిశలో ఉంచాలి. తప్పు దిశలో ఉంచినట్లయితే, అది వాస్తు దోషాన్ని కూడా కలిగిస్తుంది.

సోఫాను ఏ దిశలో ఉంచాలి? మీ ఇంట్లో సోఫా ఉందా? కాబట్టి వాస్తు శాస్త్రం ప్రకారం, సోఫాను దక్షిణ లేదా పశ్చిమ దిశలో ఉంచడం మంచిది. ఇది ఇంట్లో ఆనందం మరియు శ్రేయస్సును తెస్తుంది. అలాగే గృహస్థుల జీవితాల్లో పేదరికం రాదు, లక్ష్మీదేవి కూడా ఇంట్లోనే ఉంటుంది.

టీవీని ఏ దిశలో ఉంచాలి? టీవీ ప్రతి ఒక్కరి ఇంట్లో నిత్యావసర వస్తువు. ఈ టీవీని వాస్తు ప్రకారం ఇంటి తూర్పు గోడపై పెట్టాలి. టీవీని తూర్పు దిశలో ఉంచి చూడటం వల్ల ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ వ్యాపిస్తుంది. అలాగే ఇంట్లోని వ్యక్తుల జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నిలిచి ఉంటాయి. ప్రధానంగా వాస్తు దేవతలు సంతోషిస్తారు.

అందరి ఇళ్లలోనూ టీవీ పక్కనే ఫ్రిజ్ మరో వస్తువు. వాస్తు ప్రకారం, ఫ్రిజ్‌ను ఇంటికి ఈశాన్య దిశలో మాత్రం ఉంచకూడదు. అలాగే ఇంటి గోడలు మరియు మూలల నుండి కనీసం ఒక అడుగు దూరంలో ఉంచండి. ఫ్రిజ్ ఉంచడానికి ఉత్తమ దిశ పశ్చిమం. ఈ దిక్కున ఉంచడం వల్ల ఇంట్లోని వాస్తు దేవతలు సంతోషిస్తారు.

ఇంట్లో ఫ్రిజ్‌ని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు: ముఖ్యంగా ఇంట్లోని ఏ తలుపు ముందు ఫ్రిజ్ పెట్టకూడదు. ఫ్రిజ్‌ను డోర్ ముందు ఉంచినప్పుడు, అది సానుకూల శక్తి ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. అదేవిధంగా మైక్రోవేవ్, స్టవ్ వంటివి ఫ్రిజ్ దగ్గర పెట్టకూడదు. ఎందుకంటే స్టవ్ ఫైర్ ఎలిమెంట్, ఫ్రిజ్ వాటర్ ఎలిమెంట్. ఈ రెండింటిని ఒకదానికొకటి పక్కన పెట్టడం వల్ల వాస్తు లోపం ఏర్పడి ఇంట్లో అనేక సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఫ్రిజ్‌ని ఈశాన్య లేదా నైరుతి మూలలో మాత్రం ఉంచవద్దు.

# ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది



మద్యపానం ఆరోగ్యానికి మంచిది కాదు, మేము మద్యపానాన్ని ప్రోత్సహించడం లేదు. చాలా మంది మద్యం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తాగుతుంటారు. మితంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం కాదని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది.

కానీ అతిగా తాగితే శరీరానికి హాని కలుగుతుంది. ఆల్కహాల్ తాగే ముందు కొన్ని ఆహారాలు తినడం వల్ల ఆల్కహాల్ శరీరాన్ని అధిగమించకుండా నిరోధించవచ్చు.

**గుడ్లు:** ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. ఆల్కహాల్ తాగే ముందు గుడ్లు తినడం మంచిది. కడుపు నిండితే ఆల్కహాల్ తీసుకోవడం తగ్గుతుంది. అలాగే ఖాళీ కడుపుతో సేవిస్తే త్వరగా నిండుగా ఉండడంతో పాటు శరీర సమతుల్యత కోల్పోయి మృదువుగా మారుతుంది.

**ఓట్స్:** ఓట్స్ తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్ తినడం వల్ల ఆల్కహాల్ కాలేయాన్ని ప్రభావితం చేయకుండా నిరోధించవచ్చు, కానీ మితంగా మాత్రమే.

**అరటిపండు:** అరటిపండ్లు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను నివారిస్తాయి. ఆల్కహాల్ తాగడం వల్ల శరీరంలోని నీటిశాతం తగ్గుతుంది మరియు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది, ఇది జరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**సాల్మన్:** సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇది ఆల్కహాల్ యొక్క ప్రతికూల ప్రభావాలను నివారిస్తుంది. సాల్మన్ చేపలో ప్రొటీన్ అధికంగా ఉంటుంది, ఇది ఆల్కహాల్ శరీరం త్వరగా గ్రహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**పెరుగు:** సాధారణంగా ఆల్కహాల్ తాగేటప్పుడు పెరుగును తినరు, కానీ పెరుగు తీసుకోవడం వల్ల శరీరంపై ఆల్కహాల్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను నివారించవచ్చు.

**బెర్రీలు:** మద్యం సేవించే ముందు బెర్రీలు తినాలి. దీంతో శరీరంలో డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు.

**ద్రాక్షపండు:** మద్యం సేవించే ముందు ద్రాక్షపండు తినడం మంచిది. ఇది ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుంది.

**పుచ్చకాయ మరియు కీరదోసకాయ:** ఆల్కహాల్ తాగే ముందు పుచ్చకాయ మరియు కీరకాయలను తింటే మంచిది, ఇది శరీరంలో నీటి శాతం మెయింటెయిన్ చేయడానికి సహాయ పడుతుంది. అలాగే శరీరానికి పోషకాలు అందుతాయి.

# 'సూపర్‌ఫుడ్' ఏలకులు



మన వంటగదిలో లభించే మొత్తం మసాలా దినుసులు ఎంతో ప్రయోజనకరమైనవి, వాటి గురించి మీలో చాలా మందికి తెలుసు మరియు కొంతమందికి తెలియకపోవచ్చు. చిన్న ఏలకులు చెప్పడానికి ఒక చిన్న మసాలా కానీ దాని వాసన ఆహారాన్ని చాలా రుచిగా చేస్తుంది. ఏలకులు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన మసాలా మరియు ఒక వెచ్చని మూలికా రుచి మరియు యూకలిప్టస్, పుదీనా మరియు మిరియాలు మిళితం చేసే సువాసనను కలిగి ఉంటుంది. చిన్న ఏలకులను ఆకుపచ్చ ఏలకులు అని కూడా పిలుస్తారు మరియు సాధారణంగా మనం దీనిని ఖీర్, బిర్యానీ, కూర లేదా టీలో సమృద్ధిగా ఉపయోగిస్తాము.

ఈ సుగంధ మసాలా వంటకాలకు రిఫ్రెష్ రుచిని జోడించ డమే కాకుండా, వాటిని ఒక స్థాయిలో ఆరోగ్యకరమై నదిగా చేస్తుంది. ఏలకులు ఆరోగ్యాన్ని పెంపొందించే ముఖ్యమైన నూనెలను కలిగి ఉంటాయి. అదనంగా, ఇది యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరు స్తుంది. ఏలకులు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యకరమైన లక్షణాలతో నిండి ఉంది. ఏలకులు కూడా బరువు తగ్గడంలో సహాయపడతాయని తేలింది.

"జీర్ణసంబంధమైన సహాయం, తరచుగా మూత్రవిసర్జన చేయడంలో ప్రయోజనకరమైనది మరియు శరీర కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది." అజీర్ణం, మలబద్ధకం మరియు నీరు నిలుపుదల వంటి పరిస్థితులను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది, ఏలకులు ఒక ముఖ్యమైన బరువు తగ్గించే మసాలా. ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే రోజూ యాలకుల నీటిని తాగడం ఉత్తమమైన మార్గాలలో ఒకటిగా చెప్పబడింది. మీరు దీన్ని మీ ఆహారంలో ఎందుకు చేర్చుకోవాలి మరియు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గడానికి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

"మేము కనుగొన్నది ఏమిటంటే, ఈ చిన్న మసాలా కేలరీలను బర్న్ చేయగలదు మరియు ఆకలి మరియు ఆహార వినియోగాన్ని పెంచేటప్పుడు శరీర బరువును నిర్వహించ గలదు" అని వర్సిటీకి చెందిన ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ లూయిస్ సిస్నెరోస్-జెవాల్స్ చెప్పారు.

బరువు తగ్గడానికి ఏలకుల నీరు. బరువు తగ్గడానికి మరియు బొడ్డు కొవ్వును కరిగించేందుకు ఏలకుల నీరు.

ఎఫెక్టివ్‌గా బరువు తగ్గడానికి ఏలకుల నీటిని అద్భుతమైన పానీయంగా మార్చే కొన్ని కారణాలు ఇక్కడ ఉన్నాయి.

ఏలకులు ఉబ్బరం లేదా అజీర్తిని తగ్గించడంలో సహాయపడే ఒక ప్రసిద్ధ మసాలా. ఇది యాక్టివ్ కంపోను కలిగి ఉంటుంది, ఇది బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది, గట్ ఫ్లోరాను మరింత సమతుల్యం చేస్తుంది. ఇది సాధారణ జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.

ఇందులో మెలటోనిన్ ఉంటుంది, ఇది శరీరంలో కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

ఏలకుల యొక్క ఉత్తమ ప్రయోజనాలలో ఒకటి, ఇది మూత్రం రూపంలో పేరుకుపోయిన శరీరం నుండి అదనపు నీటిని బయటకు పంపడంలో సహాయపడుతుంది.

చాలా మందికి పొట్ట చుట్టూ అధిక కొవ్వు నిల్వ ఉండడం వల్ల వారికి వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఏలకుల నీరు ఆ పొట్ట ఉబ్బినట్లు కత్తిరించడం ద్వారా అదనపు కొవ్వును వదిలించుకోవడానికి సహాయపడుతుంది.

బరువు తగ్గడానికి ఏలకుల నీటిని ఎలా తయారు చేయాలి? మీరు చేయాల్సిందల్లా ఏలకుల పాడ్‌ను చూర్ణం చేసి దాని నుండి గింజలను తీయండి. ఇప్పుడు పాడ్ యొక్క పై తొక్క మరియు గింజలను ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా అలాగే ఉంచండి. దాని పూర్తి ప్రయోజనాన్ని పొందడానికి, ఉదయాన్నే దీన్ని త్రాగాలి. మీరు పాడ్స్‌కు బదులుగా యాలకుల పొడిని కూడా ఉపయోగించవచ్చు. బరువు తగ్గడానికి మీరు ఈ పానీ యాన్ని ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం మరియు వ్యాయామంతో కలపాలని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

# జుట్టు సమస్యలా? ఆలివ్ ఆయిల్ ఉందిగా!



ఆలివ్ ఆయిల్ లో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఆలివ్ ఆయిల్‌ను వంటలో వాడినా జుట్టుకు ఉపయోగిం చవచ్చు. చాలా మంది సాధారణ జుట్టు సమస్యలు జుట్టు రాలడం, చుండ్రు మొదలైన వాటితో భాదపడుతున్నారు. జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఇందులో పేలవమైన జీవనశైలి, రసాయన ఉత్పత్తులను తినడం, ఉపయోగించడం కూడా కారణాలు. అటువంటి పరిస్థితిలో మీరు జుట్టు కోసం కొన్ని సహజ పద్ధతులను కూడా అవలంబించవచ్చు. మీరు జుట్టు కోసం ఆలివ్ నూనెను ఉపయోగిం చవచ్చు. ఇవి సాధారణ సమస్యలను అధిగమిం చడానికి సహాయపడతాయి.

*జుట్టు పోషణ, కండిషనింగ్ కోసం:* ఆలివ్ నూనె గొప్ప మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడిబారడాన్ని నివారిస్తుంది. మీ జుట్టుకు సరైన పోషకాహారం, కండిషనింగ్ అందించడానికి అవసరమైన అన్ని అవసరమైన పోషకాలు ఇందులో ఉన్నాయి.

*మాయిశ్చరైజింగ్ ప్రభావం:* ఆలివ్ ఆయిల్ మీ తలపై చాలా మెత్తగా పొడి ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. దీని మాయిశ్చరైజింగ్ ప్రభావం దురదను తగ్గిస్తుంది. పొడిబారడాన్ని అధిగమిస్తుంది. ఇది చుండ్రుతో పోరాడుతుంది. అడ్డుపడే హెయిర్ ఫోలికల్స్‌ను తెరుస్తుంది. అడ్డుపడే ఫోలికల్స్, చుండ్రు జుట్టు రాలడానికి ప్రధాన కారకాల్లో ఒకటి. జుట్టు రాలడం సమస్యను తగ్గించడానికి మీరు ఆలివ్ నూనెను ఉపయోగించవచ్చు.

*జుట్టు రాలడం తగ్గుతుంది:* జుట్టు రాలడం వెనుక ప్రధాన కారణాలలో ఒకటి డైహైడ్రో టెస్టోస్టెరాన్ అనే హార్మోన్ ఉత్పత్తి. ఇది హెయిర్ ఫోలికల్స్‌పై దాడి చేసి, జుట్టును బలహీనపరుస్తుంది. ఆలివ్ ఆయిల్ ఈ హార్మోన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

*ఇది జుట్టు దెబ్బతడాన్ని ఆపుతుంది:* ఆలివ్ నూనెలో యాంటీఆక్సిడెంట్స్ ఉన్నాయి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. దెబ్బతినకుం డా నిరోధిస్తుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని ఆలివ్ నూనెతో నివారించవచ్చు.

*జుట్టు చిట్లిపోవడాన్ని తగ్గిస్తుంది:* ఆలివ్ ఆయిల్ మీ జుట్టు చివర్లలో చిట్లిపోకుండా నిరోధి స్తుంది. జుట్టు మందంగా మారుతుంది. జుట్టుతో పాటు, ఇది కండిషనింగ్ ప్రభావాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇందు లో ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు చిట్లిపోకుండా పొడిబార డాన్ని దూరంగా ఉంచుతాయి.

# డయాబెటిక్స్ మినహాయించవలసిన ఆహారాలు




నేడు మనం అనుసరిస్తున్న జీవనశైలితో మధుమేహం మామూలే కాదు, వ్యాధి రోజు రోజుకూ పెరుగుతోంది. అధిక రక్త చక్కెర స్థాయిలు గుండెపోటు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధి లేదా అనేక ఇతర తీవ్రమైన అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహం పూర్తిగా నయం కాదు, కానీ సరైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు.

డయాబెటిక్ పేషెంట్లు తినేవాటిలో, త్రాగే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లను తగ్గించడమే కాదు, మీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ప్రతి ఆహారం గురించి అవగాహన ఉండాలి.

**వైట్ గ్రెయిన్:** వైట్ బ్రెడ్, పాస్తా మరియు బియ్యం శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్‌లకు ఉదాహరణలు. ప్రాసెసింగ్ సమయంలో ఫైబర్స్ తొలగించబడతాయి. ఫలితంగా, ఈ ఆహారాలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను నేరుగా ప్రభావితం చేస్తాయి.

**రుచిగల పెరుగు:** సాధారణ పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. కానీ పెరుగులోని వివిధ రుచులు అస్సలు ఆరోగ్యకరమైనవి కావు. సువాసనగల పెరుగులను సాధారణంగా కొవ్వు లేని లేదా తక్కువ కొవ్వు పాలతో తయారు చేస్తారు మరియు కార్బోహైడ్రేట్లు, చక్కెరలు అధికంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

**తీపి పానీయాలు:** చక్కెర పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ రకమైన పానీయాలలో అదనపు చక్కెర ఉంటుంది, అలాగే ప్రోటీన్, కొవ్వు లేదా ఫైబర్ ఉండదు.

**బంగాళదుంపలు:** బంగాళదుంపలు ఎక్కువగా తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బంగాళదుంపలు అధిక GI వర్గానికి చెందినవి. సోడా డబ్బా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచినట్లే, ఒక కప్పు బంగాళదుంపలు కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

**తీపి అల్పాహారం తృణధాన్యాలు:** మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంగా స్వీట్లు తినకూడదు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్ల ను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి.

**పండ్లు:** అత్తిపండ్లు, ద్రాక్ష, మామిడి, చెర్రీస్ మరియు అరటిపండ్లు కార్బోహైడ్రేట్లు మరియు ఫ్రక్టోజ్ అని పిలువబడే సహజ చక్కెరలను కలిగి ఉంటాయి, ఈ పండ్లు త్వరగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖచ్చితంగా మంచివి కావు. కాబట్టి వీటిని తక్కువగా తినడం లేదా తినకపోవడమే మంచిది.

**వోట్ మిల్క్:** ఓట్ మిల్క్‌లో మాల్టోస్ అనే నిర్దిష్ట రకం చక్కెర ఉంటుంది, ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇతర రకాల కార్బోహైడ్రేట్ల మాదిరిగా కాకుండా, మాల్టోస్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

# దానిమ్మ : పండే కాదు ఆకులోనూ పోషకాలు మెండే



దానిమ్మ పండు పోషకాలు మెండు. దానిమ్మ పండుతింటే ఆరోగ్యానికి మేలు అన్న సంగతి తెలిసిందే. దానిమ్మ తింటే అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే దానిమ్మ పండు మాత్రమే కాదు ఆకులు, బెరడు కూడా అనేక వ్యాధ్యులను నివారిస్తుంది. దాడిమీ పత్రి అంటూ వినాయక చవితి రోజున గణపతిని పూజిస్తాం. ఈ ఆకు పత్రి పూజా క్రమంలో పన్నెండవది. ఇక దానిమ్మ పండులాగే ఆకు కూడా ఎరుపు రంగులో చిన్నగా, గుండ్రంగా ఉంటుంది. ఈ ఆకు పసరు వాసన వస్తుంది. ఈ పత్రి విశిష్టత ఆయుర్వేదంలో చెప్పబడింది. దానిమ్మ ఆకులతో ఏయే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చో తెలుసుకుందాం.

ఆయుర్వేదంలో దానిమ్మ ఆకుని కుష్టు వ్యాధి, చర్మ రోగాల నివారణకు ఉపయోగిస్తారు. దానిమ్మ ఆకులను కషాయంగా చేసుకుని రోజుకు రెండు సార్లు తాగితే సీజనల్ దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

నిద్ర లేమి వారికి దివ్య ఔషధం దానిమ్మ ఆకుల పేస్ట్ తో చేసిన కాషాయం. మూడు వంతుల నీటిలో దానిమ్మ ఆకుల పేస్ట్ ని వేసి ఆ నీరు అర వంతు వచ్చే వరకూ మరిగించి ఈ నీటిని రోజూ రాత్రి నిద్ర పోయేముందు తాగితే సుఖ నిద్ర మీ సొంతం.


గజ్జి, తామర వంటి స్కిన్ సంబంధ వ్యాధులతో ఇబ్బంది పడుతుంటే దానిమ్మ ఆకుల పేస్ట్‌ను అప్లై చేస్తే నయం అవుతుంది. అంతేకాదు శరీరం మీద ఉన్న పుండ్లు, గాయాలు త్వరగా తగ్గుతాయి.

చెవి నొప్పి, ఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడేవారు దానిమ్మ ఆకుల రసం తీసుకుని అందులో నువ్వుల నూనె లేదా ఆవ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని రెండు చుక్కలు రెండు చెవుల్లో వేస్తుంటే చెవి నొప్పి, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

నోటి సంబంధిత వ్యాధుల నుంచి మంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిలో పుండ్లు ఉంటే దానిమ్మ ఆకుల రసాన్ని నీటిలో కలిపి ఆ నీటితో పుక్కిలిస్తుండాలి. దీంతో నోటి సమస్యలు నివారింపబడతాయి.

ముఖంపై మొటిమలు తగ్గడానికి బెస్ట్ చిట్కా దానిమ్మ ఆకుల పేస్ట్. ఈ పేస్ట్‌ను మొటిమలపై రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు తరచుగా ఏర్పడుతుంటే దానిమ్మ ఆకుల జ్యూస్ రోజుకు రెండు టి స్పూన్ల మేర తాగవచ్చు.

# గ్యాస్ట్రిక్ సమస్యను పూర్తిగా తగ్గించే పానీయాలు



గ్యాస్, 100లో 95 శాతం మంది ఇదే ప్రాబ్లమ్ తో ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ అని అనిపించ గానే మెడికల్ షాపులో దొరికే ఏవో ట్యాబ్లెట్స్, సిరప్‌లను తీసుకొచ్చి తక్షణ ఉపశమనం పొందు తున్నారు. కానీ గ్యాస్‌ని మాత్రం అంతగా పట్టించు కోవడం లేదు. కానీ ఈ నిర్లక్ష్యమే ఆ తర్వాత ప్రమాదకరంగా తయారై, ప్రాణాల మీదకు తీసుకొ స్తుంది. దీంతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే మొదట్లోనే జాగ్రత్త పడి ఇంట్లో ఉండే చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే గ్యాస్‌కి ఇంక బైబై చెప్పేయ వచ్చు. మరి ఆ చిట్కాలేంటో తెలుసుకోవాల నుకుంటున్నారా.

1. **నిమ్మ సోడా:** నిమ్మకాయకి ఆహారాన్ని అరిగించే శక్తి ఉంది. ఓ గ్లాసు నీటిలో కొద్దిగా బేగింగ్ పౌడర్, నిమ్మరసం కలపాలి. భోజనం చేశాక ఈ నీటిని తాగితే గ్యాస్ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి.

2. **జీలకర్ర:** జీలకర్ర ఆహారాన్ని ఈజీగా అరిగిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచడంలో సహాయ పడుతుంది. రోజూ ఉదయాన్నే పరగడుపున ఓ గ్లాస్ గోరువెచ్చటి నీటిలో జీలకర్ర కలిపి తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. అలాగే ఈ నీటి వల్ల కడుపు ఉబ్బరం కూడా తగ్గుతుంది.

3. **వాము:** గ్యాస్ట్రిక్ సమస్యలను, జీర్ణ వ్యవస్థకి సంబంధించిన సమస్యలను, కడుపు నొప్పిని తగ్గించడంలో వాము బాగా సహాయ పడుతుంది. తరచుగా భోజనం తర్వాత ఓ గ్లాస్ గోరు వెచ్చటి నీటిలో వాము పొడిని కలుపుకుని తాగితే చాలా మంచిది.

4. **ఇంగువ:** ఇంగువ కూడా గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యలను తగ్గించేందుకు బాగా పని చేస్తుంది. ఓ గ్లాస్ గోరువెచ్చటి నీటిలో ఇంగువ పొడిని కలుపుకుని భోజనం తర్వాత తింటే చాలా రిలీఫ్‌గా ఉంటుంది. కానీ దీన్ని ఎక్కువగా తీసుకుంటే గుండెల్లో మంట వస్తుంది.

5. **త్రిఫల చూర్ణం:** చివరిగా త్రిఫల చూర్ణం. ఇది పలు అనారోగ్య సమస్యలకు అద్భుతంగా పని చేస్తుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్ సమస్యలకు కూడా ఇది అద్భుతంగా పని చేస్తుంది. టేబుల్ స్పూన్ త్రిఫల చూర్ణాన్ని ఓ గ్లాస్ గోరువెచ్చటి నీటిలో కలుపుకుని తాగితే కడుపు సమస్యల నుంచి బయట పడవచ్చు.

## చిన్న వాల్తేర్ మహమ్మదీయ మసీద్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్న వాల్తేరు మహమ్మదీయ మసీదు యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరిగినటువంటి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మరియు తూర్పు నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ మహమ్మద్ రహమతుల్లా మరియు మైనార్టీ సెల్ సెక్రెటరీ మహమ్మద్ గౌస్ చేతుల మీదుగా నిరుపేద కార్మికులకు ప్రతి ఒక్కరికి ఐదు కేజీలు చొప్పున రైస్ అందజేయడంతోపాటు మన దేశానికి స్వాతంత్రం వచ్చిందనే నినాదంతో పావురాలను స్వేచ్ఛగా గాల్లోకి విడిచి విడిచిపెట్టి మువ్వన్నెల జెండా ఎగరవేసి పిల్లలకు చాక్లెట్స్ పుస్తకాలు పెన్నులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ముస్లిం మైనార్టీ సభ్యులు మరియు చిన్న వాల్తేర్ మసీద్ యూత్ కమిటీ సభ్యులైన ఖాదర్, రఫీ మరియు షఫీకి నజీర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జె.కె హైస్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎంవీపి కాలనీ జె. కె. హైస్కూల్ ఆవరణంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్ జాతీయ జెండాను ఎగురవేసిరి. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ , జాతి మతాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగ ఈరోజు అని , ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా బ్రిటీష్ వారి నుండి మనకు స్వాతంత్ర్యం లభించిందని , అదే స్ఫూర్తితో యువత దేశాన్ని అభివృద్ధి చేయుటకు క్రమశిక్షణ తో , పట్టుదలతో కృషి సల్పి , విద్యార్థులు పాశ్చాత్య వ్యామోహం విడనాడి దేశ అభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని కోరారు.

ఈ సందర్భంగా 6, 7, 8వ విద్యార్థులు బృందంగా రివ్వు , రివ్వు మని ఇదే మన భారతం సారే జహస అచ్చా దేశభక్తి గేయాలను ఆలపించగా 9, 10 విద్యార్థులు తేనెల తేటల మాటలతో, దేశం మనదే తేజం గేయాలతో ఆలపించారు .చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు కె.అనిల్ కుమార్, కె. లక్ష్మణ్, ఏ . సత్యశ్రీ, ఎన్ . కృష్ణకుమారి, ఎస్. పద్మ , సెల్వ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న విశాఖ సిపి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న విశాఖ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,

2023వ సంవత్సరం నందు రాష్ట్ర శాంతిభద్రతల విభాగ అదనపు డీజీ గా పనిచేస్తూ విశిష్ట సేవలు అందజేసినందుకు గానూ పీపీఎంకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భముగా ఈ ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ (పీపీఎం) ను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు గారు చేతులు మీదుగా విశాఖ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., అందుకొని పోలీసు శాఖకు స్ఫూర్తి గా నిలువడం జరిగినది.

అదే విధముగా శ్రీ డి.సూరి బాబు, ఎస్.ఐ-2239 గారు 2022, 2023 సంవత్సరముల నందు క్రైమ్ విభాగమునకు చేసిన అత్యుత్తమ సేవలకు గానూ ఈ రోజు(ఐ.పి.ఎం) పోలీస్ మెడల్‌ను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అందుకోవడం జరిగినది.

నగర క్రైమ్ బ్రాంచ్ నకు అత్యుత్తమ సేవలు అందించి ప్రతిష్టాత్మక (ఐ.పి.ఎం) పోలీస్ మెడల్ ను అందుకుని నగర పోలీసు శాఖకు స్ఫూర్తి గా నిలిచిన శ్రీ డి.సూరి బాబు, ఎస్.ఐ-2239కి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., ఈ సందర్భముగా తన అభినందనలు తెలియజేశారు.

## రామావతార్ స్కూల్‌లో పంద్రాగస్టు వేడుకలు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం సీతమ్మధార కేఆర్ఎం కాలనీలో గల రామావతార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆగస్టు 15వ తేదీ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్కూల్ యాజమాన్యం అయిన రామావతార్, వసంత మరియు స్కూల్ ఉపాధ్యాయులు అందరూ చాలా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలకు కవాతులో తగిన శిక్షణ ఇచ్చి నిర్వహించడం జరిగింది. తదుపరి స్కూల్ కరస్పాండెంట్ శ్రీ రామావతార్ గారు పతాక ఆవిష్కరణ గావించి, జాతీయ జెండా గొప్పతనాన్ని మరియు జాతీయ జెండా ఆత్మాభిమానానికి, సార్వభౌమాధికారానికి చిహ్నం అని ఆకాశవీధిలో జాతీయ జెండా రెపరెపలాడుతూ ఉంటే ప్రతి భారతీయుడి గుండె దేశభక్తితో ఉప్పొంగుతుంది అనే విలువైన సందేశాన్ని ఇచ్చారు తదుపరి పిల్లల జాతీయ గీతాలాపన మరియు అమరవీరులను కొని ఆడుతూ స్పీచ్‌లు ఆటల పాటలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు స్వీట్లు పంచడం మొదలైన కార్యక్రమాలతో ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ముగిసింది.

గత సంవత్సరం 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థికి, స్కూల్ కరస్పాండెంట్ రామావతార్ కుమారుడైన సునీల్ తన అమ్మమ్మ నాన్నమ్మ తాతల జ్ఞాపకార్థం తన నాన్నగారి చేతులు మీదుగా రూ. 2500 బహుకరించారు.

## లెబెన్స్ హిల్ఫే దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశపు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు లెబెన్స్ హిల్ఫే మానసిక దివ్యాంగుల పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి లెబెన్స్ హిల్ఫే సంస్థ డైరెక్టర్ శ్రీమతి జి లక్ష్మి సూర్యశ్రీ, ప్రెసిడెంట్ శ్రీ జే సుధాకర్ రెడ్డి మరియు రోటరీ క్లబ్ హాఫ్ గ్రేటర్ విశాఖ సి. యాసీన్, సెక్రటరీ శ్రీ నేతాజీ మరియు ఇతర సభ్యులు శ్రీ వంశీ సూర్య కిరణ్ రాజేశ్వరి మరియు జెట్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ ప్రభాకర్ మరియు ఇతర జె సి ఐ సభ్యులు ప్రజాపిత బ్రహ్మకుమారి సోదరీ రామేశ్వరి రమా అక్క మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు దీనిలో భాగంగా మానసిక దివ్యాంగులు బాలబాలికలు మార్చ్ ఫాస్ట్ మాస్ డ్రిల్ మరియు నేలమ్మ అనే దివ్యంగురాలైన బాలిక ప్రసంగం మరియు దేశభక్తి గేయాలతో అందర్నీ అలరింప చేశారు తదుపరి పిల్లలందరికీ బహుమతి ప్రధానోత్సవం మరియు స్వీట్స్ పంచడం జరిగినది.

## ఇండియాలో పొడవైన జాతీయ రహదారులు



NH-44: 2 - 8 3745 KM
NH-27: పోర్బందర్ - సిల్చార్ (అస్సాం) 3507 KM
NH-48 - 3 2807 KM
NH52: సంగ్రూర్ (పంజాబ్) - అంకోలా (కర్ణాటక) 2317 KM
NH30: సితార్ గంజ్ (UK) - ఇబ్రహీంపట్నం (ఏపీ) 1984 KM
NH6: హజిరా (గుజరాత్) - కోల్కతా 1949
NH16: కోల్కతా - చెన్నై 1711 KM
NH19: ఆగ్రా (యూపీ) - డంకుని (బెంగాల్) 1435 KM
NH7: వారణాసి - కన్యా కుమారి 1296 KM.

## రైళ్ల స్వల్ప ముగింపు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)** వాల్టెయిర్ డివిజన్‌లోని ఎన్‌జి లైన్‌లో ట్రాఫిక్ బ్లాక్ కారణంగా 17-ఆగస్టు-2024న వాల్టెయిర్ డివిజన్‌లోని నౌపడా-గుమిపూర్ సెక్షన్‌లో ట్రాఫిక్ బ్లాక్ కారణంగా కింది రైలు సర్వీసులు షార్ట్ టర్మినేట్ చేయబడతాయి మరియు చిన్నగా ప్రారంభమవుతాయి.

లిరైళ్లను క్లుప్తంగా మూసివేయడం మరియు ప్రారంభించడం.

1. రైలు నం. 08522 విశాఖపట్నం - గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ 17.08.2024న విశాఖపట్నం నుండి బయలుదేరి శ్రీకాకుళం రోడ్డులో ముగించబడుతుంది.

2. రైలు నం. 08521 గుణుపూర్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ 17.08.2024న గుణుపూర్‌కు బదులుగా శ్రీకాకుళం రోడ్డు నుండి విశాఖపట్నం వరకు బయలుదేరుతుంది.

అందువల్ల పైన పేర్కొన్న తేదీలో గుణుపూర్-శ్రీకాకుళం రోడ్డు మధ్య సర్వీసు లేదు.

3. రైలు నం. 18117 రూర్కెలా - గుణుపూర్ రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్ రూర్కెలా నుండి 16.08.2024న బయలుదేరి పలాస వద్ద ముగించబడుతుంది.

4. రైలు నం. 18118 గుణుపూర్-రూర్కెలా రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్ 17.08.2024న గుణుపూర్‌కు బదులుగా పలాస నుండి బయలుదేరుతుంది.

అందువల్ల పై తేదీల్లో గుణుపూర్-పలాస మధ్య సర్వీసు లేదు.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

## అనకాపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకం ఎగరవేసిన రాష్ట్ర హెూమ్ వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర హెూమ్ వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖ మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత గురువారం ఉదయం జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం త్రివర్ణ పతాకానికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్ లతో కలిసి వందన సమర్పణ చేసారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగరవేసి, పోలీస్ గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రసంగించారు.

**జాతీయ సమైక్యతను చాటి చెప్పిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

వివిధ పాఠశాలలకు చెందిన 11 విద్యార్థిని విద్యార్థుల బృందాలు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాలను తిలకించి, విద్యార్థిని విద్యార్థులకు హెూమ్ శాఖామాత్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను మంత్రి అందజేశారు. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కొక్కిరాపల్లి, విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి, ఎం జె పి ఏ పి బీసీ రెసిడెన్షియల్ స్కూల్, తానాం, విద్యార్థిని విద్యార్థులకు రెండవ బహుమతి, జడ్పీ గర్ల్స్ హై స్కూల్, కశింకోట, విద్యార్థిని విద్యార్థులకు మూడవ బహుమతి గా ఎంపిక చేసి బహుమతులను మంత్రి అందజేశారు.

**194 మంది అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రధానం**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ సిబ్బందికి ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవిలతో కలిసి హెూమ్ శాఖ మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత అందజేశారు.

**వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్**

మహిళాభివృద్ధి మరియు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ సమగ్ర శిక్ష అభియాన్, జీవీఎంసీ, మెప్మా, అటవీశాఖ, ఉద్యాన శాఖ, ఏపీఎంఐపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, మత్స్యశాఖ, పశు సంవర్థక శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, హెూం శాఖ మాత్యులు వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, అనకాపల్లి శాసనసభ్యులు, జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు.

చివరిగా మంత్రి వంగలపూడి అనితను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి లతో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై శ్రీనివాసరావు, అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, సిపిఓ రామారావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, మండల రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిప్యూటీ తాసిల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు జాతీయ పతాక ఆవిష్కరణ మహెూత్సవంలో పాల్గొని వందన సమర్పణ చేశారు.

## వాల్టెయిర్ డివిజన్ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ తాటిచిట్లపాలెంలోని వాల్టెయిర్ రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ సౌరభ్ ప్రసాద్, డివిజనల్ రైల్వే మేనేజర్, జాతీయ జెండాను ఎగురవేసి, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, భారత్ స్కౌట్స్ & గైడ్స్ మరియు సివిల్ డిఫెన్స్ కు చెందిన ఆగంతుకులు సమర్పించిన రాష్ట్రీయ సలామీని స్వీకరించారు.

శ్రీ ప్రసాద్ తన ప్రసంగంలో, రైల్వే సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు, డివిజన్ యొక్క అద్భుతమైన పనితీరును సాధించడంలో వారి నిర్విరామ కృషిని ప్రశంసించారు. మన స్వాతంత్ర్య శతాబ్దికి దారితీసిన అమృత్‌కాల్ సమయంలో మన ప్రగతి పయనంలో ఒక మైలురాయిగా ఈ స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

ఎఫ్‌వై 23-24లో రూ.10,000 కోట్ల ఆదాయాన్ని మొదటిసారిగా అధిగమించడం, రికార్డు స్థాయిలో రూ.10,268.72 కోట్లకు చేరుకోవడంతో సహా డివిజన్ యొక్క అద్భుతమైన విజయాలను శ్రీ ప్రసాద్ హైలైట్ చేశారు. ఇనుప ధాతువు ట్రాఫిక్‌లో 22% పెరుగుదల, రోజుకు సగటున 58 రేక్‌లు మరియు సుదూర కార్యకలాపాలలో గణనీయమైన విస్తరణలు, రైళ్లలో 74% పెరుగుదల మరియు నిలిచిపోయిన కేసులలో 39% తగ్గింపుతో అతను గుర్తించాడు. డివిజన్ స్క్రాప్ పారవేయడం ఆదాయాలలో రూ.161.53 కోట్లను నమోదు చేసింది, ఇది మునుపటి సంవత్సరం కంటే 71.8% పెరిగింది మరియు రూ.8.12 కోట్లతో నాన్-ఫేర్ రాబడిలో 46.84% పెరుగుదలతో కొత్త గరిష్ట స: ఈ వేడుకలో ADRM (Infra) శ్రీ సుధీర్ కుమార్ గుప్తా, ADRM (ఆపరేషన్స్) శ్రీ మనోజ్ కుమార్ సాహూ, మంజుశ్రీ ప్రసాద్, ECORWWO ప్రెసిడెంట్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ శ్రీ ఏపీ దుబే, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ రంజన్ మొహంతి మరియు ఇతర శాఖ అధికారులు మరియు సిబ్బంది.

ఈ కార్యక్రమంలో డివిజనల్ కల్చరల్ అసోసియేషన్, సిబ్బంది మరియు ఆర్‌పిఎఫ్ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ప్రదర్శించబడ్డాయి, ఉత్కంఠభరితమైన డేర్‌డెవిల్ మోటార్‌సైకిల్ ప్రదర్శన హైలైట్. వారి సేవలకు గుర్తింపుగా, వేడుకలను ఘనంగా విజయవంతం చేసిన కళాకారులకు మరియు నిర్వాహకులకు డిఆర్‌ఎం శ్రీ ప్రసాద్ నగదు పురస్కారాలను ప్రకటించారు.

# ఉత్తమ లైన్మెన్‌గా శ్రీనివాస్‌కు అవార్డు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మేజరు పంచాయతీ పరవాడలో ఏపిఈపిడీసిఎల్ లైన్‌మేన్‌గా భాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం మెరుగైన విద్యుత్ సేవలను అందిస్తున్న ఉత్తమ లైన్ మేన్ అహార్డు గ్రహీత బండారు శ్రీనివాసరావు ఉత్తమ సేవలకుగాను 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విశాఖలోని ఏపిఈపిడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఎస్ ఇ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా లైన్ మేన్ శ్రీనుకు పరవాడ గ్రామం తరపున సర్పంచ్ సిరిపురుపు అప్పలనాయుడు, కూటమి నాయకులు పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీనివాసరావు, గండి నమోబాబు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జెండా పండుగలో వృద్ధ మహిళలకు ఘన సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం దిబ్బవీధి శ్రీ సీతారామ దేవస్థానం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్వాతంత్ర వేడుకలలో భాగంగా నిర్వాహకులు వినూత్న రీతిలో 70 సంవత్సరాలు పైబడిన పదిమంది వృద్ధ మహిళలకు ఘన సత్కారం చేశారు. 70 సంవత్సరాలు పైబడి వీధిలో జరిగే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న వీరికి దిబ్బ వీధి సీతారామ దేవస్థానం చైర్మన్ దాడి భాస్కరరావు, ఆలయ పారాయణ మహిళా సభ్యులు చే శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త దొడ్డి వెంకట సత్యనారాయణ ( బాబు) జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీధి పెద్దలు మద్దాల కృష్ణారావు, సూరిశెట్టి జగ్గారావు కాంద్రే గుల అప్పారావు ఎల్లపు గోవింద,పీలా రమణారావు, కొణ తాల వాసు, శిల్పరిశెట్టి భాస్కరరావు, ఎల్లపు సత్యనారా యణ మద్దాల జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ (విశాఖ సమాచారమ్):** సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నామని ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ తెలిపారు. లారెన్స్ మైఖేల్ ఫెర్నాండెస్ COMCOS (E) కమోడోర్, కమాండింగ్ జలాంతర్గాములు, తూర్పు నౌకాదళ కమాండ్ విశాఖపట్నం వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్.సి.సి ఎన్.ఎస్.ఎస్, స్పోర్ట్స్, స్కౌట్స్ రేంజర్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తొలుత ధ్వజా రోహణం చేసి సభని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం బైబిల్, గీత, ఖురాన్, గురు గ్రంథ సాహిబాలని విద్యార్థినులు పఠించారు. మంచి ముఖ్యమైన అంశాన్ని పాటించారు. దేశభక్తి గీతాలను శ్రావ్యంగా ఆలాపించారు. చక్కని నృత్యా లని అభినయించారు . కార్యక్రమంలో కౌన్సిల్ సలహా దారులు, డాక్టర్ హరిణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారని ప్రెస్ ఇన్‌చార్జ్ హిందీ ఆచార్య డా॥ పి.కె. జయలక్ష్మి తెలిపారు.



కే.జే.పురం ప్రతిభా రత్నంకి మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు విశాఖ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌లచే పౌర సన్మానం. విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

# ఆదోని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి', ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఈ ఆదివారం మీ జీ తెలుగులో!







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరంభం నుంచే అంతులేని వినోదం అందించడమే లక్ష్యంగా రియాలిటీ షోలు, సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోన్న ఛానల్ జీ తెలుగు. ప్రేక్షకులకు మరింత వినోదం అందించేందుకు నేరుగా తమ అభిమాన బుల్లితెర నటీనటులను కలిసే అవకాశం అందిస్తూ ఆదోనిలో ఆగస్ట్ 10 శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది. అంతేకాదు! వారం వారం సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైంది. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే!

జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. మీ అభిమాన యాంకర్ లాస్య వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు.

# నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పక్కా రహదారులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం లోని మూడు మండలాలకు చెందిన అన్ని గ్రామాలకు రహదారులు మరమ్మతులతో పాటు పక్క రోడ్ల నిర్మాణాలు జరుపుతామని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని వెలగవలస రోడ్డు నుండి డోకిశిల వయ ఎన్ ములగ మీదుగా రూ.285 లక్షల అంచనాతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకు స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారుల మర మ్మత్తులు నిర్వహణ ను గాలికి వదిలి వయడంతో రోడ్లన్నీ గుంతలుగా మారిపోయాయని, దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పనులు మంజూరు చేసిన ప్పటికీ గత ప్రభుత్వ నిర్వాకం వలన కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితి ఏర్పడిందని. ఈ పరిస్థితులన్నిటిని చక్కదిద్ది రాబోయే ఐదు సంవత్సరాలలో మండలంలోని అన్ని గ్రామాలకు పక్కా రహదారుల నిర్మాణాన్ని చేపడుతామని అన్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాలలో నిర్మించ బోయే సిమెంట్ రోడ్లకు గాను ప్రతి పాదనలు పంపించే కార్యక్రమం జరుగు తుందని త్వరలోనే గ్రామాలలో అన్ని వీధు లకు సిమెంటు రోడ్ల నిర్మాణం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి చిన్నమ నాయుడు, మండల పార్టీ అధ్యక్ష కార్య దర్శులు గొరజాన చంద్రమౌళి, బోను చంద్రమౌళి అధికారులు , టిడిపి, జన సేన, బిజెపి తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ న్యూస్ ఛానెళ్ళకు మీడియా హక్కుల ప్రయత్నం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జర్నలిస్టులను ఐక్యతతో ఉండాలని ఏపి మీడియా ఫెడరేషన్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమం కొరకు, ప్రభుత్వ పథకాల కొరకు అహర్నిశలు పాటుపడుతుందో అటువంటి యూనియన్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు అందరు సభ్యత్వం చేసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు విశ్వప్రయత్నం చేస్తున్న ఇండియన్ జర్నలిస్టు యునియన్ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లి బాబు రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎం.లత, సీనియర్ జర్నలిస్ట్ ఎంవిఎస్‌జి తిలక్ వారి ఆధ్వర్యం లో విశాఖ పట్నం నందు జర్నలిస్టుల యూనియన్ నాయకులు, పాత్రికేయులతో నిర్వహించిన సమావేశం నందు, పలువురు విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి యూనియన్ యొక్క కార్యాచరణ, ప్రణాళిక, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న యాజమాన్యం, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ లో వర్కింగ్ జర్నలిస్టుగా ఉన్న విలేకరుల ద్వారా జర్నలిస్టుల ఐక్యత కొరకు హక్కుల కొరకు, సంక్షేమం కొరకు సాధించుకునే దిశగా మీతో కలిసి ముందడుగు వేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ప్రభుత్వ పథకాల కొరకు, మీ వంతు సహాయ సహకారాలు మా యూనియన్‌కి అందించమని కోరడమైనది. దీనిలో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులకు హక్కులు కల్పించే విధంగా తమ వంతు కృషి చేస్తామని చెల్లబోయిన శ్రీనివాసు, పి. ఢిల్లి బాబు రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం నందు గల పలువురు సీనియర్ జర్నలిస్టులు, చక్రవర్తి ఎస్ కె కె భాషా యువ సురేష్ రాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ల ఆందోళనకు మెడికల్ రిప్స్ మద్దతు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కోల్‌కత్తలో వైద్య విద్యార్థిని పై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ముక్తకంఠం తో ఖండిస్తూ శుక్ర వారం ఆర్ కే బీచ్ రోడ్ల లో జూనియర్ డాక్టర్లు చేసిన ర్యాలీ లో పాల్గొని మద్దతును ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ రిప్రెజెన్టేటివ్ యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు P.V. సుధాకర్ సమక్షంలో తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ, డాక్టర్ వృత్తి చాలా సున్నితమైనదని అన్నారు. ఐనప్పటికి కొలకతలో ఒక మెడికల్ పీ జీ వీద్యార్థిని నీ అత్యాచారం చేసి చంపేయడం దారుణం అన్నారు. జూనియర్ డాక్టర్లు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని వారికి సంఘీభావం ప్రకటించారు. నిందితులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు.

ఇంత మంది వచ్చారు అంటే సమస్య ఎంత జటిలమైనధో అర్థమవుతోంది అన్నారు. డాక్టర్‌ల పైన అనేక దాడులు జరుగుతున్నాయని దీనికి ప్రభుత్వం భాధ్యత వహించి రక్షణ కల్పించాలని కోరారు. చట్టాలు కఠినంగా అమలు చేయాలని, డాక్టర్లు చేసే ప్రతి ఉద్య మం వెనుక మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ మద్దతు ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు రాజేష్ స్రవంతి రాష్ట్ర నాయకులు సంజయ్ మహిళా మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలలో విద్యార్థులకు బహుమతి ప్రదానం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న రెప్లికాన్ ఐఐటీ నీట్ అకాడమీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించింది. ఫిజిక్స్ కెమిస్ట్రీ మాథ్స్ తదితర అంశాలపై క్విజ్ పోటీలు సీనియర్ జూనియర్స్ రెండు విభాగాలుగా నిర్వహించారు. విద్యార్థుల మేధస్సును పెంచేందుకు క్విజ్ పోటీలు ఎంతో దోహదపడతాయని అకాడమీ డైరెక్టర్లు డి శివ నాయుడు, డి పి ఎన్ రామకృష్ణ అన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆ మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జివిఆర్ మూర్తి, కే పవన్, ఎం కృష్ణారావు అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సామాజిక ప్రజాసేవ ప్రశంసా పత్రం అందుకున్న శెట్టి మోహన్



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఆదివాసి గిరిజన ప్రజలకు సామాజిక & సమాజ సేవ చేస్తున్నందుకు గాను గుర్తించి ఈరోజు అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ గార్ల చేతుల మీదుగా ఉత్తమ సామాజిక ప్రజాసేవ ప్రశంస పత్రం శెట్టి మోహన్ కి అందజేశారు ఈ సందర్భంగా శెట్టి మోహన్ మాట్లాడుతూ మన ఆదివాసి గిరిజన కుటుంబ సభ్యులకు మరింత సేవా సౌభాగ్యం కల్పించుటకు అవకాశం కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు. అలాగే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు ఈ ప్రశంస పత్రం నాకు స్ఫూర్తినిస్తుందని నాలో ఒక కొత్త ఆనందాన్ని నింపుతుందని ఇంత గొప్ప ప్రజాస్వామ్య దేశంలో మనం పుట్టినందుకు గర్వపడుతూ మన ఆదివాసి ప్రజలు అన్ని రంగాలలో గొప్ప ప్రగతిని సాధిస్తూ ముందడుగులు వేయాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ శుక్రవారం రేబాక నందుగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానా చార్యులు ఐ వి ఎస్ ఎస్. శ్రీనివాసరావు సిబ్బంది, మరియు విద్యార్థులు కలెక్టర్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయోగశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఆనంతరను ప్రధానాచార్యులు ప్రిన్సిపల్. శ్రీనివాస రావు కళాశాల ఆభివృద్ధి గురించి వివరించారు. కలెక్టర్ విద్యార్థులతో సంభాషించి వారికి మెరుగైన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యప్రణాళికా అధికారి రామారావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ నిర్మించమని ప్రయాణికుల ఆవేదన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ గ్రామంలో, సబ్ స్టేషన్ సెంటర్లో బస్ షెల్టర్ లేక విద్యార్థులు, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సబ్ స్టేషన్ సెంటర్లో పరవాడ గ్రామానికి చెందిన పబ్లిక్ పౌరుడు కూర్చోవడానికి ఒక బెంచ్ ఏర్పాటు చేశారు. అలాగే బస్ షెల్టర్ కూడా నేర్పించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# అనుమానస్పద మృతి

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వేలికి కూతపాటి దూరములో ఉన్న పాండురంగని గ్రామ సమీపంలో చెట్టుకు వేలాడుతున్న మహిళా మృతదేహం గ్రామస్తులకు కనిపించడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. వివరాల్లోకి వెళితే అనంతగిరి మండలం కోనాపురం గ్రామానికి చెందిన కిలో పద్మ(35) అనే మహిళ అరకువేలి మండలం పద్మాపురం పంచాయతీకి చెందిన పాంగి కొండ అనే వ్యక్తితో కొన్ని సంవత్సరాల క్రితమే వివాహం అయింది వీరికి ఇద్దరి ఆడపిల్లలు ఉన్నారు. ఒకరి వయసు మూడు సంవత్సరాలు కాగా ఇంకొక వయసు ఐదు సంవత్సరాలు. ఈమె పాండురంగని గ్రామంలో తన బంధువుల ఇంటికి కొన్ని రోజుల క్రితమే వెళ్లిందని ఇప్పుడు శవమై చెట్టుకు వేలాడుతూ కనిపించిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈమె మరణం అనుమానస్పదముగా ఉందని వారు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో పర్యాటక విస్తృతికి కృషి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పర్యాటక విస్తృతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పర్యాటక అధికారి ఎన్ నారాయణరావుకు ఆదేశించారు. 2047 నాటికి ఎకానమికల్ మాస్టర్ ప్లానింగ్ ఫర్ డెవలపింగ్ విశాఖపట్నం సిటీ రీజియన్ గ్రోత్ హబ్ అంశంపై శుక్రవారం నీతి అయోగ్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లాలో ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు ఉన్న రంగాలను గుర్తించాలని తద్వారా నూతన పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు దిశగా అన్ని చర్యలు చేపట్టాలని నీతి అయోగ్ అధికారులు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక అభివృద్ధి పెద్ద ఎత్తున చేపట్టుటకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. అందులో ఆర్థిక అభ్యున్నతి సాధించుటకు అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. వారం రోజుల్లో జిల్లాలో గల ఉన్న అవకాశాలపై ప్రత్యేక నివేదిక తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో అందమైన ప్రకృతి వనరులు ఉన్నాయని అనేక ఔషధ విలువలు గల మూలికలు ఉన్నాయని వాటి ద్వారా స్థానికంగా వైద్య సేవలు పలుచోట్ల అందుతున్నాయని, అటువంటి వాటిని పెద్ద ఎత్తున



ప్రజలకు అందుబాటులో తీసుకుని రావడం, పర్యాటకులను ఆకర్షించడం ద్వారా ఈ ప్రాంతం ప్రకృతి వైద్య సూచనలకు హబ్ గా మారగలదని అన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ వంటి సదుపాయాలు రావడం వలన పార్వతీపురం మన్యం జిల్లాకు సులభంగా రావచ్చని జిల్లా కలెక్టర్ అన్నారు. అవసరమైతే కొంతమంది ఆసక్తి గల అభ్యర్థులకు వాటిలో శిక్షణ ఇప్పించడం ద్వారా మరింత వృత్తినైపుణ్య సేవలు అందుతాయని చెప్పారు. ఆధ్యాత్మిక రంగంలో జిల్లా ప్రత్యేకత సంతరించుకుందని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తోటపల్లి, పెద్దగడ్డ వంటి రిజర్వాయర్లు ఉన్నాయని వాటిలో వాటర్ స్పోర్ట్స్ పెట్టుటకు అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్, ట్రెక్కింగ్ వంటి అంశాలను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. పర్యాటక రంగంలో ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసి మంచి సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేసి టికెట్ ధరలు నిర్ణయించడం ద్వారా వాటి నిర్వహణ చక్కగా సాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పర్యాటక ప్రాంతాల్లో భోజన వసతులను స్వయం సహాయక సంఘాలకు అప్పగించుటకు చర్యలు చేపడుతామని అన్నారు. అదేవిధంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వహణలో అన్ని సురక్షిత విధానాలు విధిగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అందులో అనుభవజ్ఞులను తీసుకురావాలని అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం ఏర్పాట్లు చేయాలి.సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని పర్యాటక అధికారికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సీతంపేటలో ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ కు అదనపు సౌకర్యాలు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన మ్యూజియం ప్రారంభోత్సవం, ప్రకృతి వ్యవసాయం, అడ్వెంచర్ స్పోర్ట్స్ తదితర కార్యక్రమాల ప్రారంభోత్సవానికి కూడా ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురస్కారం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొని కాంశ్య పతకం సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయిన ఓ విద్యార్థినికి స్థానికబ్యాంక్ కోలనీ వద్ద గల సన్ స్కూల్ యాజమాన్యం ఆర్థిక సహాయం అందించింది. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న భీమిలి మండలం చిప్పాడకు చెందిన వెంపాడ కుష్మితకు సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాస్ 5 వేల రూపాయిల ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 2 నుండి 5



వరకు హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయ బాక్సింగ్ పోటీలో పాల్గొన్న కుష్మిత స్వర్ణపతకం సాధించి సెప్టెంబర్ 4 నుండి 9 వరకు నేపాల్‌లో జరగనున్న అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అని ఆయన అన్నారు. ఆమె ప్రతిభను గుర్తించి ప్రోత్సాహించాలనే సంకల్పంతో కుష్మిత కు 5 వేల రూపాయిలను అందజేశానని ఆయన అన్నారు. అంతర్జాతీయ పోటీలోకూడా రాణించి తల్లి తండ్రులకు, పుట్టిన ఊరుకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కాగా బాలిక తండ్రి కనకరాజు ఆర్మీ ఉద్యోగి, తల్లి సత్యవతి గృహిణి, కోచ్ ఆదినారాయణ సహకారంతో బాలిక అంతర్జాతీయ పోటీలకు హాజరుకానున్నది.

# 'వికసిత్ ఆంధ్ర 2047' లక్ష్యాలను సాధించేందుకు అధికారులు సమష్టి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వికసిత్ భారత్‌లో భాగంగా వికసిత్ ఆంధ్ర 2047 కు సంబంధించిన రాబోయే 5 సంవత్సరాల (2024-29) జిల్లా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ అధునాతన పద్ధతులు వినియోగించడం ద్వారా ఇప్పుడు ఉన్న అభివృద్ధి, ఉత్పత్తులను పెంచవచ్చని, తద్వారా ఎకనామిక్ గ్రోత్ పెరుగుతుందన్నారు. జిల్లా యాక్షన్ ప్లాన్(2024-29) తయారులో అధికారులు విజన్‌తో పనిచేయాలని, డాక్యుమెంట్స్ తయారు చేయడంతో పాటు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి నిర్ణీతమైన సమయంలో సమర్పించాలన్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ తయారు చేసే విధానం పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో చీఫ్ ప్లానింగ్ అధికారి జి.రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు.

ఈ సమీక్షా సమావేశంలో సంబందిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లిపి విజ్ఞాన శాస్త్రం

18 మరియు 19 వ శాతాబ్దికి చెందిన కొందరు పాశ్చాత్య పరిశోధకులు ఒక భ్రమను వ్యాపింపచేసారు. ప్రాచీనకాలంలో భారతీయ ఋషులకు వ్రాత పరిజ్ఞానం లేదు. 300-400 బిసిఇ సంవత్సరాల పూర్వం భారతదేశంలో వాడు కలోనున్న చబ్రాహ్మీబిలిపి మరియు ఇతర లిపులు భారతదేశం బయట పుట్టినవే.

డా.ఓర్ ఫ్రీడు మరియు మ్యుయెలర్ అనువారు మరో ప్రతిపాదన ప్రచారం చేసారు. భారతదేశానికి లేఖన విద్య గ్రీకుల నుండి లభించినది.

సర్ విలియం జోన్స్ అనునతడు భారతీయుల బ్రాహ్మీలిపి సెమెటిక్ లిపి నుండి ఉత్పన్నమైనదనే మరో భ్రమను ప్రచారం చేసాడు.

ప్రొ. బేన్ ఫ్రే మరియు బేవర్ అనువారు బ్రాహ్మీలిపి మూలం ఫోనీషియన్ లిపి అని ప్రచారం చేసారు.

డా.డేవిడ్ డిరింజర్ అనునతడు అరేమిక్ లిపి నుండి బ్రాహ్మీ లిపి ఉత్పన్నమైనదనే ఊహను ప్రచరం చేసాడు .

సంస్కృత సాహిత్య చరిత్ర వ్రాసిన మాక్స్ ముల్లర్ భారతదేశంలో లేఖన కళ 400 %దీజజు% సంవత్సరాల పూర్వం నుండి మాత్రమే వాడుకలోనున్నదని మరో భ్రమను ప్రచారం చేసాడు. మన దౌర్భాగ్యం కారణంగా తర్వాత కాలంలో పరిశోధనలు చేసిన భారతీయులు కూడా పాశ్చాత్యులనే ఆదర్శంగా తీసుకొని వారితో గొంతు కలిపారు. వారి భ్రమాత్మక సిద్ధాంతాలనే వీరు సత్యాలని ప్రతిపాదించారు. ఈ పరిశోధన, ప్రతిపాదన ప్రక్రియలో ఎవ్వరు కూడా మన దేశ పరంపరను, గ్రంథలిపి వికాసగాధలను పరిశోధించే ప్రయత్నం ఏ మాత్రము చేయలేదు.

**ఈ పరిస్థితిలో వాస్తవాన్ని పరిశీలిద్దాం!**

ప్రసిద్ధ పురాతత్వవేత్త మరియు లిపి పరిశోధకుడు అ.బ.వాలావల్కర్ మరియు ప్రఖ్యాత లిపికారుడు పద్మశ్రీ వాకణకర్ - అనువారు తమ పరిశోధనలో భారతీయ లిపి జన్మస్థానం భారతదేశమే అని నిరూపించారు. ధ్వన్యాత్మకత ఆధారంగా లేఖన పరంపర భారతదేశంలో వేదకాలము నుండి బాగా వాడుకలో ఉండి ప్రసిద్ధి చెందింది. దీనికి అనేక పురాతత్వ సాక్ష్యాలున్నాయని వారు నిరూపించారు.

రోమను లిపికి చెందిన 'గిల్ సాంస్' అనే రకమైన అక్షరాల నిర్మాత ఎరిక్ గిల్ అనునతడు ఇలా చెప్పాడు : ఒకానొక అక్షరము ఒకానొక సమయంలో ఒకానొక ధ్వనికి పర్యాయవాచకంగా ఉంది ఉంటుంది. కాని రోమను లిపి అధ్యయనం చేస్తే ఒకానొక అక్షరం, ఒకానొక ధ్వనికి పర్యాయపదంగా ఉంటుందని చెప్పలేము. ఉదా: %ఆబస్త్రష్ట్ర -% ఈ నాలుగు అక్షరాలు 7 రకాలుగా ఉచ్చరించబడతాయి (ఓహ్, అఫ్,అఫ్,అఊ,ఔ,ఊ,అ) ఇవి వ్రాసిన తర్వాత గిల్ తన సిద్ధాంతంగా ఒక సత్యాన్ని ఇలా చెప్పారు : "మా రోమను అక్షరాలు ధ్వనియొక్క లేఖనము, ముద్రణము సరిగ్గా చేస్తాయని చెప్పడం మూర?త్వమే అవుతుంది."

రెండవ వైపు భారతదేశంలో ధన్యాత్మక లేకహంపరంపర యుగ యుగాలుగా వస్తున్నది. దీనికి అనేక ఋజువులు మన ప్రాచీన వాఙ్మయములో లభిస్తున్నాయి.

1.యజుతైత్తరీయ సంహితలో ఒక కథ ఉన్నది. దేవతలకు ఒక సమస్య వచ్చిపడినది. మాట(వాణి) అనేది మాట్లాడిన తర్వాత అదృశ్యమైపోతుంది. ఈ నిరాకారమైన మాటను సాకారం చేయడమెలా? దేవతలు ఇంద్రుని వద్దకు వెళ్లి ఇలా అడిగినారు : " వాచంవ్యా కుర్వీత' అనగా వాక్కుకు ఆకారమును ఇవ్వండి. అప్పుడు ఇంద్రుడన్నాడు. దీనికోసం నేను వాయువును సాయం తీసికోవాలి. అనగానే దేవతలు అందుకు సమ్మతించారు. అపుడు ఇంద్రుడు వాక్కుకు ఆకారమునిక్చినాడు. వాక్కుకు ఆకారమును ఇవ్వడమే లేఖనవిద్య. ఇది ' లిఇంద్రవాచన్య వ్యాకరణమ్లి' అనే పేరున ప్రసిద్ధమైనది.

2.అధర్వవేదములో గణక ఋషికృతసూక్తం 'లిగణపతిబిఅథర్వశీర్షంలి' పేరుతో ఉన్నది. దీనిలో లేకహన్ విద్య యొక్క ఉత్పత్తికి సంబంధించిన ప్రమాణములున్నవి. క్రింది వాక్యాలలో ఇది స్పష్టంగా కనిపిస్తున్నది.

గణాదిం పూర్వముచ్చార్యవర్ణాదిం తదనన్తరమ్ । అనుస్వారః పరతరః ।

అర్ధేందులసితమ్ । తారేణరుద్ధం । ఏతత్ తవ మనుస్వరూపమ్ । గకారః

పూర్వరూపమ్ । అకారో మధ్మమరూపమ్ అనుస్వారశ్చాస్త్య రూపమ్ ।

బిందురుత్తర రూపమ్ । నాదః సంధానమ్ ఎ సంహితా సంధిః ఎ సైషా గణేశ విద్యా ।

**దీని అర్థము :** మొదట ధ్వనియొక్క గణమును ఉచ్చారణ చేయాలి . తర్వాత అదే క్రమములో వర్ణములను రంగుల సాయంతో వ్రాయాలి. తదనంతరం అక్షరము పైన అనుస్వారము అర్ధచంద్రాకారంలో వ్రాయాలి. ఈ విధంగా హే గణేశ్ ! మీ చిత్ర స్వరూపము ఈ విధంగా గ్ అనే హల్లు మరియు మధ్యస్వర భాగము అనగా అకార రూపదండము మరియు అంతముక్త అనుస్వారము అవుతుంది . దీనినాదము లేదా సంధి రూప ఉచ్చారణ చేయుట - ఇదియే గణేశ విద్య. దీనిని గణపతి తెలిసికొనియున్నాడు.

3.ధ్వని సూత్రములనిచ్చే దేవుడు శంకరుడు. భిన్న భిన్నమైన వేదశాఖలు చెప్పేఆరు మృత్యువాత పడిన కారణంగా ఆ శాఖలు లుప్తమంపోవుచున్నవి. అందువలన వానిని కాపాడే దృష్టితో సనకాది సిద్ధులు దక్షిణాదినున్న చిదంబరంలో నున్న శివుని వద్దకు వెళ్లి ప్రార్థించినారు. ఆ ప్రార్థన నాలకించి పరమశివుడు అలౌకికమైన శివతాండవ నృత్యము చేస్తూ మధ్యలో తన డమరుకమును తొమ్మిది మరియు ఐదు అనగా పదునాలుగుసార్లు మ్రోగించినాడు. దాని నుండిఉ 14 ధ్వని సూత్రాలు వెలువడినవి. దీనినే మాహేశ్వర సూత్రములన్నారు. దీన్ని వర్ణిస్తూ ఇలా చెప్పబడినది

నృత్యావసానే నటరాజ రాజౌ సనాద ఢక్కాం నవ పంచవారమ్ ।

ఉద్ధర్తు కామః సనకాది సిద్ధాన్ ఏతద్విమర్శే శివసూత్ర జాలమ్ ॥

కౌశిక సూత్ర- ।

పదునాల్గు మాహేశ్వర సూత్రములు : అ, ఆ, ఇ,ఈ,ఉ,ఊ,ఋ,ౠ,ఏ,ఐ,ఓ,ఔ - ఈ సూత్రముల ఉపదేశము పాణిని మహర్షికి లభించింది. దాని ఆధారంగా ఆ మహర్షి తన వ్యాకరణ గ్రంథము 'అష్టాధ్యాయి' రచించినారు. ఆ గ్రంథమే ధ్వన్యాత్మక భాషను, దాని వికాసాన్ని శాస్త్రీయంగా ఉంచుతుంది.

4.వేదముల స్మరణ మరియు శుద్ధత చిరస్థాయిగా నుండుట కొరకు అనేకమంది మహర్షులు అనేక జటిల పఠన పద్ధతులు వికసింపచేసినారు. అవి జటా, మాలా, శిఖా, రేఖా, దండ, రథ, ధ్వజ మరియు ఘనపాఠ - ఈ వేదపఠన పద్ధతులు వ్రాత లేకుండా సురక్షితంగా ఉంచుట సాధ్యంకాదు.

5.మహాభారత కర్త వ్యాసమహర్షి మహాభారత రచనకు ఉపక్రమించునపుడు ఏర్పడిన సమస్య. దీనిని ఎవరు వ్రాస్తారు? దాని కొరకు గణేశుణ్ణి స్మరించారు. 'కావ్యస్యలేఖనార్థాయ గణేశం స్మర్యతామ్ మునే' - అప్పుడు గణేశుడు ప్రత్యక్షమైనాడు. అప్పుడు వ్యాసుడన్నాడు 'లేఖకో భారతస్యాస్య భవ గణనాయకః' - మీరు మహాభారత గ్రంథ లేఖకులు కావాలన్నాడు. దీని నుండి తెలియు విషయం మన గణేశుడు ఆనాటి మూర్ధన్యలిపికారుడు అని అర్థమగుచున్నది.

పాణిని మహర్షి 'ఋగ్వేదవిద్య'లో ఇలా వివేచించి చెప్పినాడు - వాక్కు తన నాలుగు పదములలోని చివరి పదమైన 'వైఖరి' లో బయలు వెడలుతుంది. మనుష్యుని శరీరంలోని ఐదు అవయవాల సాయంతో ధ్వని ఉత్పన్నము అవుతుంది. దీని ఆధారంగా అచ్చులు, హల్లులు ఏ అవయవ సాయంతో ఉచ్చరిస్తామో ఆ అవయవాన్ననుసరించి వర్గీకరించుట క్రింది విధంగా జరిగింది.

**1. కంఠ్యములు:** శ్వాస కంఠము నుండి వెలువడుతుంది. అప్పుడు ఏ ధ్వనులు వెలువడుతాయో అవి ఈ వర్గము క్రిందకు వస్తాయి. అ, ఆ, క, ఖ,గ,ఘ,హ మరియు విసర్గ (ః)

**2. తాలవ్యములు:** కంఠము నుండి కొద్దిపైన దంతములు దగ్గర కఠిన తాల భాగముపై నుండి శ్వాస బయలు వెడలినప్పుడు ఆ ధ్వని, ఇ, ఈ, చ, ఛ,జ,ఝ,, య మరియు శ - అను అక్షరములు ద్వారా అభివ్యక్తీకరించబడును.

**3. మూర్ధన్యములు:** నాలుక కొనను కొంచెం వెనుకకు తీసికొని కోమల తాల భాగముపై తాకి ధ్వని వెడలినప్పుడు ఈ అక్షరాలు పలుకుతాయి. ఋ, ౠ, ట,ఠ,డ,ఢ,ణ,ష

**4. దంత్యములు :** నాలుక దంతములకు తాకునప్పుడు ఈ అక్షరముల్ పలుకుతాము. త,థ,ద,ధ,న,ల,స

**5. ఓష్ఠ్యములు:** రెండు పెదవులు సాయంతో ఈ అక్షరములు పలుకుతాము - ఉ,ఊ,ప,ఫ,బ,భ,మ మరియు వ మిశ్రిత అక్షరములు : పై అక్షరములు కాకుండా మిగిలినవి. ఏ,ఐ,ఓ,ఔ,అం,అః

పైన తెలుపబడిన ధ్వని శాస్త్రముననుసరించి లిపి వికసించబడింది. మరియు కాలక్రమమలో లిపులు మార్పులు చెందుచుండినవి. దీని ఆధారంగానే ధ్వనిశాస్త్రం యొక్క మూల సిద్ధాంతము ఏర్పడినది. ప్రఖ్యాత పురాతత్వవేత్త వాలావాల్కర్ గారు ప్రాచీన ముద్రలతో లభించిన లిపులను అధ్యయనం చేసారు. ఈ అధ్యయనము ద్వారా వారు మూలరూపంలో మహేశ్వరి లిపి అనబడే వైదిక లిపి ఏర్పడినట్లు వారు ఋజువు చేసారు. కొద్దికాలం తర్వాత అదే బ్రాహ్మీలిపిగా, నాగరలిపిగా అభివృద్ధి చెందినది. ప్రఖ్యాత లిపి శాస్త్రవేత్త శ్రీ వాకణకర్ ద్వారా తయారు చేయబడిన క్రింది చార్టులో మనం ఇదంతా గమనించవచ్చు.

**పురాతత్వ ఋజువులు :** లిపి యొక్క అభివృద్ధి క్రమము, పురాతత్వ ఋజువులపై శ్రీ వాలావాల్కర్ మరియు శ్రీవాకణకర్ విస్తృతంగా పరిశోధనలు గావించారు. అనేక ప్రతిపాదనలు చేసారు. వారి ప్రతిపాదనలను గూర్చి డాఎఎ మురళీమనోహర జోషి తన ప్రసిద్ధ వ్యాస పరంపర 'లిపి' విధాత గణేశ్ లో అనేక అంశాలను ప్రస్తావించారు. అనేక ఋజువులు చూపించినారు. అతి ప్రాచీనకాలము నుండియే భారతదేశంలో లిపి విద్య, లేఖన కళ ప్రచారమందున్నది. అది పూర్తిగా ధ్వనిశాస్త్రముపై ఆధారపడి తయారైంది. ఈ శాస్త్రీయ దృష్టి ప్రపంచంలోని ఏ ఇతర లిపులలోను లేదు.

'ఇప్పుడు పురాతత్వ శాస్త్రంలోని ఋజువుల గురించి చర్చిద్దాం! బ్రిటిష్ మ్యూజియంలో ఒక ముద్ర (సీల్) ఉన్నది. దాని క్రమసంఖ్య : 31-11-366/1067-47367-1881. 6 BCE శతాబ్దానికి చెందిన ఈ ముద్రలో బాబిలోనియాకు చెందిన కీలాక్షరలిపి మరియు మన బ్రాహ్మి లిపి రెండూ కలిసియున్నవి. కీలాక్షరలిపి 1936 లో మాత్రమే చదవగలిగినారు. మధ్యలో నున్న పంక్తిని తెలియని అజ్ఞాతలిపిగా వదిలివేసారు. పురాతత్వ లేఖనవేత్త వాలావాల్కర్ మాత్రమే ఈ అజ్ఞాతలిపిని చదివి చూపినారు. యూరపు పండితుల వాదనలను బూటకమని ఋజువు చేసారు. భారతీయ లిపికి మూలాధారము ఇతర దేశములయందున్నదే వాదనలను పటాపంచలు చేసారు. ఈ ముద్ర అశోకునికి పూర్వము మహేశ్వరీ లిపిలో వ్రాయబడిన సంస్కృత భాషకు సాక్షీభూతముగా న్నన్నది. ఈ పంక్తి పాఠము ఇలా ఉన్నది. 'అవఖేజ్ఞరాఖను ఔహర్మమభ్యః దదదు' - ఇది గ్రీకు కీలాక్షర లిపిలో వ్రాయబడిన అనుబంధమునకు సంస్కృతభాషలో వ్రాయబడిన అనువాదము. ఈ ఋజువుతో పాశ్చాత్య లిపి పరిశోధకులైన మెక్డోనల్ మరియు బ్యూహలర్ లు ప్రతిపాదించిన లిపి సిద్ధాంతాలు బూటకములని తేలిపోయినవి. భారతీయులు 5 బిసిఇ శతాబ్దిలో లిపిని విదేశాల నుండి అరువు తెచ్చుకొన్నారనే సిద్ధాంతం పచ్చి అబద్ధమని వారి పరిశోధనలు భారతదేశానికి సంబంధించినవి అన్నీ బూటకములని తెలియుచున్నది. పాశ్చాత్య లిపి పరిశోధనలు నిస్సారములని తేలిపోయినవి - ఇదే విధంగా మరో మహత్యపూర్ణమైన పురాతత్వ సాక్ష్యం లభించింది. ఇది ప్యారిస్ మ్యూజియంలో ఉన్నది. (లూవ్రే మ్యూజియం) ఇది 3000-2400 బిసిఇ నకు చెందినది. పాలస్తీనాలో త్రవ్వకాలు జరిపినప్పుడు లభించిన నాణెము . ఇది సార్గన్ అను రాజు కాలానికి చెందినది. ఈ నానేపు ముద్రను చూసి జాన్ మార్షల్ ఆశ్చర్యం వ్యక్తం చేసాడు. దీని యొక్క పురాతత్వ ఫలితాలు అత్యంత సంభ్రమాన్ని కల్గిస్తున్నాయి. సింధులోయ నాగరికత నాటి ముద్రతో దీనికి పోలిక ఉన్నది. దీనితో భారతీయ లిపి పుట్టుక విదేశీయమైనదనే పాశ్చాత్య వాదనకు కాలదోషం పట్టినది. ఇప్పుడు కనీసం మన దేశీయపండితులు భారతీయ లిపి బయట నుండి అరువు తెచ్చుకొన్నదనే వాదనన్ కట్టిపెట్టినారు. అయినప్పటికీ భారతీయ లిపి ప్రాచీనతను సంబంధించిన ప్రశ్నలపి ఆంగ్ల మానస పుత్రులైన మన దేశీయ పండితులు మౌనమే పాటిస్తున్నారు. మనువాదాన్ని సరిగా వినిపించడంలేదు.

**వైదిక ఓంకారము:**

ఇదే క్రమములో మనం 6 బిసిఇ శతాబ్దానికి చెందిన సోహగరా తామ్రశాసనమును పరిశీలించాము. ఈ శాసనము మొదటి పంక్తిలోనే ఓంకార చిత్రము చెక్కబడియున్నది . ఈ ఓంకారము వాలావాల్కర్ ప్రదర్శించిన చార్టులో ముద్రింపబడినదే - ప్రక్కనున్న ఇతర చిత్రాలను పరిశీలించినప్పుడు కూడా వానిలోను వైదిక ఓంకారము,స్వస్తిక్ వంటి హిందూ ఆధ్యాత్మిక చిహ్నాలు ముద్రింపబడినవి. ఇవి అన్నీ నాణెములకు సంబంధించిన చిత్రములే. వైదిక ఓంకారము ఈ ఆకృతిలో ఎందుకు ఉందనే ప్రశ్నకు సమాధానం 'జ్ఞానేశ్వరి' లో వివరించబడినది.

అ-కార చరనయుగళ ఎ ఉ- కార ఉదర విశాల -
మ-కార మహామండల ఎ మస్తకా - కారే ॥ 19
హేతీన్హీ ఏకవటలే । తేవ శబ్ద బ్రహ్మ కవళల ।
తే మియాం గురుకృపా నమిలే । ఆదిబీజ ॥ 20
- 'జ్ఞానేశ్వరి'

(ఎ) జ్ఞానేశ్వరి మరియు వాలావాల్కర్ చెప్పిన వైదిక ఓంకారముల సామ్యము

శబ్ద బ్రహ్మ లేదా ఏకాక్షర బ్రహ్మ, ప్రణవము యొక్క ఆకృతిని గూర్చి 'జ్ఞానేశ్వరి' లోని వర్ణన చాలా మహత్వపూర్ణమైనది. ఆధునిక దేవనాగరి లిపిలో వ్రాయబడుచున్న ? తో ఈ వర్ణన పూర్తి సామ్యము లేకున్నా వాలావాల్కర్ గారు చూపించిన వైదిక ఓంకారముతో పూర్తి సామ్యమును కలిగియున్నది. మహేశ్వరి సూత్రములలోణి 'అర్ధేందు సిద్ధాంతమును' గూర్చి లోతుగా ఆలోచన చేసినచో ఈ చిక్కు సమస్యకు సమాధానం లభిస్తుంది. వైదిక ఓంకార చిత్రమును పరిశీలిద్దాం. మొదట క్రింద రెండు అర్ధచంద్రాకారములున్నవి. ఇవి 'అ' కారము ప్రతీకలు. వీనిపైన ఒక అర్ధచంద్రాకరమున్నది. ఇది 'ఉ' కారమునకు ప్రతీక. అన్నింటి పైన ఒక వృత్తము మరియు అర్ధచంద్రబిందు సహితము ఉన్నది. ఇది 'మ' కారమునకు ప్రతీక - ఈ విధంగా జ్ఞానేశ్వరిలో వర్ణించిన ఓంకారము, గీత మరియు ఉపనిషత్తులలో వర్ణించిన ఏకాక్షర బ్రహ్మ లేదా ప్రణవము - మరే పేరుతో చెప్పినా , అది మహేశ్వరి సూత్రములలోని ' లిఅర్ధేందుబిసిద్ధాంతములి ' ననుసరించి చెప్పిన ఓంకారము - అది నిర్ణయింపబడిన నాదముల యొక్క ప్రతీకయే ! ఈ నాదముల ప్రతీకలను క్రమపద్ధతిలో జోడించినప్పుడు ఏర్పడిన ఒక నిశ్చిత ఆకృతియో! దేవనాగరి లో కూడా ఇదే సూత్రము వర్తించుచున్నది. వైదిక ఓంకార చిత్రమును 90 డిగ్రీల నుండి గడియారపు ముల్లు దిశలో త్రిప్పినచో దేవనాగరి ఓంకారముతో చక్కగా సరిపోవును. - వైదిక ఓంకారము ప్రస్తుత దేవనాగరి ఓంకారమునకు రూపాంతరము చెందిన యాత్రయే భారతీయ లిపి యొక్క వికాసగాథ! దీనిని మనము ఋగ్వేదము నుండి పద్మపురాణము వరకు పరిశోధించి చూడవచ్చు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మీదేవి పూజలు

## ఆలయాలకు భక్తుల తాకిడి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా పట్టణంలో అమ్మవార్ల ఆలయాలని భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు భక్తి ప్రపత్తులతో వరలక్ష్మీదేవిని తమకు తోచిన రీతిలో అమ్మవారికి చీరలు, వెండి బంగారు వస్తువులుతో కొలిచారు. అమ్మవారి ప్రతిమలను తయారు చేసి పూజలు సమర్పించారు. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీదేవి పూజ సందర్భంగా గవరపాలెంలో కొలువైన సంతోషిమాత అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరణ చేశారు. ధనలక్ష్మి అవతారంలో సంతోషిమాత అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తి పార్వతీయంలో మునిగి తేలేరు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం దేవదాయ శాఖ ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజా సులోచన, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి దేవి పూజ సందర్భంగా బాలాలయంలో సామూ హిక వరలక్ష్మీదేవి వ్రతాలను నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణ మాసం నాలుగు శుక్రవారం కూడా ఆలయ మండపంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల ఆలయాలకు శ్రావణ శోభ

## కనకమహాలక్ష్మి అమ్మవారికి నూతన వస్త్రాలు

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించిన గంట్ల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని పలు ఆలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. తెల్లవారుజామునే అమ్మవార్లను సుప్రభాత సేవతో మేలుకొల్పి ఆరాధన గావించారు అనంతరం భక్తులకు అమ్మవార్ల దర్శనాలు కల్పించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కనకమహాలక్ష్మి అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. అలాగే కన్యకా పరమేశ్వరరి ఆలయంలో కూడా శ్రీను బాబు ప్రత్యేక



పూజలు జరిపించారు. అమ్మవార్ల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షముగా ఉండాలని కోరుకున్నట్ల శ్రీను బాబు చెప్పారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై 17న నగరంలో బాలల హక్కుల కమిషన్ అవగాహనా కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 17న శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నగరంలోని సూర్యాబాగ్ మహా విశాఖ నగర పాలక సంస్థ జోనల్ 4 కార్యాలయం సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నియంత్రణలో జిల్లాకు చెందిన రిటైల్ కెమిస్ట్ లు మరియు డ్రగ్గిస్ట్ ల పాత్రపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,విశాఖ జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ల సంయుక్త ఆధ్వర్యాన అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు గొండు సీతారాం, జిల్లా ఔషధ నియంత్రణాధికారులతో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన మాదక ద్రవ్యాల నియంత్రణకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆ ధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్న సదస్సులు, సమావేశాలు, అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా విశాఖ జిల్లా ఔషధ నియంత్రణ శాఖాధికారుల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బాలలకు మాదక ద్రవ్యాలు చేరువ కాకుండా జిల్లాకు చెందిన కెమిస్టులు, డ్రగ్గిస్టులు ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎటువంటి చర్యలు చేపట్టాలో సుదీర్ఘ చర్చ జరపనున్నట్లు సీతారాం తెలిపారు.

# పాచిపెంట మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం



పార్వతీపురం మన్యం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్): పాచిపెంట మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. సాలూరు నియోజకవర్గంలో రూ.20 కోట్లతో పర్యాటక పనులు ప్రతిపాదించామని, అందులో దాదాపు రూ.12 కోట్ల వరకు పనులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ఆమె అన్నారు.

రూ.1.60 కోట్లు నిధులతో పాచిపెంట మండలంలో పారమ్మ దేవత గుడికి కొండపైకి వెళ్ళే రోడ్డు పనులకు మంత్రి సంధ్యారాణి శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గెలిచిన నెల రోజుల్లోనే పారమ్మకొండ రోడ్డు మంజూరు చేసామని ఆమె పేర్కొన్నారు. త్వరలో పాచిపెంట, సాలూరు గిరిజన మండలాలకు అన్నా క్యాంటీన్ లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అన్ని గిరిజన మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్ మంజూరు చేయడం జరిగిందని ఆమె చెప్పారు. నియోజక వర్గంలో 31 గ్రామాలకు తాగు నీటి పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. అన్ని గిరిజన గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ క్రింద ఇంటింటికి తాగు నీరు కల్పించుటకు చర్యలు చేపట్టామని ఆమె అన్నారు. అయితే జల్ జీవన్ మిషన్ క్రింద చేపట్టుటకు అవకాశం లేని 70 గ్రామాలలో బోరు, ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో రెండు వేల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ముఖ్య మంత్రి నిర్ణయించారని ఆమె వివరించారు. ప్రజలు తమ సమస్యలు తెలియజేయాలని, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. కుటుంబాల్లో బాంధవ్యాలు పెంచుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కార వేదికకు కుటుంబ సమస్యలు సైతం వస్తున్నాయని, చిన్న సమస్యలు ఉంటే కుటుంబంలోనే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

శివరాత్రి రోజున పెద్ద ఎత్తున యాత్ర జరిగే పారమ్మ తల్లి కొండకు తారు రహదారి పనులు ప్రారంభం పట్ల పారమ్మతల్లి భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఎన్నో సేవ కార్యక్రమాలు చెయ్యడానికి అమ్మవారు మంత్రి సంధ్యా రాణికి శక్తిని ఇవ్వాలని పారమ్మతల్లి భక్తులు ఆకాక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# కోల్‌కతా ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే: కోల్‌కతా హైకోర్టు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ఆవరణలో గురువారం అర్ధరాత్రి దుండగులు విధ్వంసానికి పాల్పడ్డారు. దీనిపై కోల్‌కతా హైకోర్టు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. దీనిని దురదఅష్టకరమైన ఘటనగా తెలిపింది. పోలీసులు కూడా తమను తాము రక్షించుకోలేకపోతున్నారని, అలాంటప్పుడు వైద్యులు భయం లేకుండా ఎలా పనిచేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రభుత్వాన్ని మందలించిన న్యాయస్థానం.. ఇలాంటి ఘటనలు తలెత్తే అవకాశం ఉన్నప్పుడు పోలీసులు సాధారణంగా 144 సెక్షన్ విధిస్తారన్నారు. మరి ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని న్యాయస్థానం ప్రశ్నించింది. 7 వేల మంది ఒకేసారి నడుచుకుంటూ ఆస్పత్రి వద్దకు రావడం అసాధ్యమని అభిప్రాయపడింది. వైద్యులు తమ విధులను భయం లేకుండా నిర్వర్తించేలా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వివరించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

# కలకత్తా జూనియర్ డాక్టర్ హత్యను ఖండించిన ఐద్వా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జూనియర్ మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్యను ఐద్వా విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. జరిగిన బీచ్ దగ్గర కాళీమాత టెంపుల్ నుండి పార్క్ హోటల్ వరకు జరిగిన డాక్టర్స్ ర్యాలీలో పాల్గొని ఐద్వా మద్దతు తెలియజేసింది. ఈ ఘటన మరో నిర్భయగా పేర్కొనవచ్చు. ఈ ఘటన దేశాన్ని మరొక్క సారి ఉలిక్కిపడే విధంగా తలపించింది. ఈ ఘటన వివరాల్లోకి వెళ్తే అతి కిరాతకంగా దుండగులు ఆమెను సామూహిక అత్యాచారం చేసి, హత్య చేయటం అనేది అత్యంత పాషవికంగా జరిగినట్లుగాతెలుస్తుంది. హాస్పటల్స్ అంటే దేవాలయాలు గాను, డాక్టర్స్ అంటే దేవుళ్ళుగా భావిస్తాం. అటువంటి డాక్టర్లకే రక్షణ లేనప్పుడు సామాన్య మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుంది అని మహిళా లోకం ఘోషిస్తుంది.78 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో రోజుకి 87 మంది మహిళలపై అత్యాచారాలు, హత్యలు నమోదవుతున్నాయని అంటే భరతమాతకి జై నినాదం ఎటు వెళుతుంది. నిర్భయ ఘటన తరువాత వర్మ కమిషన్ సిఫార్సులు ప్రక్కకు నెట్టి వేయబడ్డాయి. మహిళా రక్షణకు ఏ ప్రభుత్వాలకు కూడా చిత్తశుద్ధి లేదు.

బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జోక్యం చేసుకొనిసిబిఐ నిష్పక్ష పాతంగా దర్యాప్తు చేయాలని, హంతకులు ఎంతటి వారైనా వెంటనే అరెస్టు చేసి మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా తీర్పును వెను వెంటనే వెల్లడించాలని, మహిళా రక్షణకు జాతీయ రక్షణ కమిషన్ ఏర్పాటు చేయాలని, వర్మ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ఐద్వా డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి, జిల్లా కమిటీ సభ్యులు కె.సంతోషం, జి. మణి తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాయకరావు పేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులు పట్ల ముఖ్యంగా నిరుపేదలు, వృద్ధులు మరియు మహిళలు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలన్నారు.

నేషనల్ హైవే లో వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు.

గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల కట్టడికి ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు.రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు.జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో ఇన్చార్జి నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ బి.అప్పారావు,

పాయకరావుపేట ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.జోగారావు సిబ్బంది ఉన్నారు.

# 5 రాష్ట్రాల్లో వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం

## దేశ వ్యాప్తంగా మహా వృక్షాలను పరిరక్షించుకోవడం మన బాధ్యత

## డాక్టర్ శశిప్రభ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సిఫా ట్రస్ట్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వృక్షాబందన్ కార్యక్రమం చిల్డ్రన్స్ మూమెంట్ ఫర్ క్లైమేట్ జస్టిస్ నేతృత్వంలో అయిదు రాష్ట్రాల్లో శుక్రవారం నిర్వహించడం జరిగిందని సిఫా ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శశిప్రభ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం విశాఖపట్నం లో సీతమ్మధారలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తో కలిసి విలేకరుల తో మాట్లాడారు. ప్రధానంగా చిల్డ్రన్ మూమెంట్ ఫర్ క్లైమేట్ చేంజ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా డౌనూరులో, అనకాపల్లి జిల్లా కోటలు రూట్లలో ఒడిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లా సిమిలిగూడలో, కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు లో, తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్ లో వృక్షాబందన్ కార్యక్రమం నిర్వహించాం అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ వృక్షాబందన్ కార్యక్రమం నిర్వహించడానికి నిరంతరంగా ప్రయత్నం ఆగస్టు రెండో తేదీ నుంచి కృషి చేస్తున్నామన్నారు. విభిన్న స్వచ్ఛంద సంస్థల సహకారంతో దేశ వ్యాప్తంగా మహా వృక్షాలను పరిరక్షించుకోవడం మన బాధ్యత గా తాము భావిస్తున్నామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ అంబాసిడర్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో విత్తనాలతో కూడిన రాఖీలు అధిక సంఖ్యలో తయారు చేశారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకూ వాడవాడలా వృక్షాబందన్ కార్యక్రమాలు శుక్రవారం గ్రీన్ అంబాసిడర్స్ విద్యార్థులు నిర్వహించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.